# ప్రొవిన్షియల్ దివాలా చట్టము, 1920.

(1920 లోని 5వ చట్టము)

(25 ఫిబ్రవరి 1920)

ప్రెసిడెన్సీ పట్టణముల వెలుపల అధికారితగల న్యాయస్థానములచే శాసింపబడెడి దివాలాకు సంబంధించిన శాసనమును ఏకీకరించుటకు మరియు సవరించుటకైన చట్టము.

ప్రెసిడెన్సీ పట్టణముల వెలుపల అధికారితగల న్యాయస్థానములచే శాసింపబడెడి దివాలాకు సంబంధించిన శాసనమును ఏకీకరించుట మరియు సవరించుట ఉపయుక్తమైనందున;

ఇందు మూలముగ ఈ క్రింది విధముగ శాసనము చేయబడినది:—

1. (1) ఈ చట్టమును ప్రొవిన్షియల్ దివాలా చట్టము, 1920 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము మరియు విస్తరణ.

(2) ఇది, 1956 నవంబరు 1వ తేదీకి అవ్యవహిత పూర్వము "బీ" భాగము రాజ్యములలో చేరియుండిన రాజ్యక్షేత్రములకు మరియు అనుసూచిత జిల్లాలకు తప్ప యావద్భారత దేశమునకు విస్తరించును.

2. (1) ఈ చట్టములో విషయగతమైన లేక సందర్భగతమైన వైరుధ్యము ఏదేని ఉన్ననే తప్ప— నిర్వచనములు.

(ఏ) "ఋణదాత"లో డిక్రీదారు చేరియుండును; "ఋణము"లో నిర్ణీత-ఋణము చేరియుండును; "ఋణస్థుడు"లో నిర్ణీత-ఋణస్థుడు చేరియుండును;

(బీ) "జిల్లా న్యాయస్థానము" అనగా తత్సమయమున ప్రెసిడెన్సీ పట్టణపు స్థానిక హద్దుల వెలుపల ఏదేని ప్రాంతములో ఆరంభిక అధికారితగల ప్రధాన సివిలు న్యాయస్థానము అని అర్థము;

(సీ) "విహిత" అనగా ఈ చట్టము క్రింద చేయబడిన నియమముల ద్వారా విహితపరచబడిన అని అర్థము;

(డీ) "ఆస్తి"లో ఏ ఆస్తిని, లేక ఏ ఆస్తి లాభములను వ్యయనము చేయుటకు ఎవరేని వ్యక్తికి అధికారము ఉండి, అట్టి అధికారమును అతడు తనమేలు కొరకు వినియోగించవచ్చునో ఆ ఆస్తి చేరియుండును;

(ఈ) "ప్రతిభూతి పొందిన ఋణదాత" అనగా ఋణస్థుడి నుండి తనకు రావలసిన ఏదేని ఋణమునకై ప్రతిభూతిగా ఋణస్థుని ఆస్తిపై లేక అందలి ఏదేని భాగముపై తాకట్టు, ప్రభారము లేక ధారణాధికారము కలిగియున్న వ్యక్తి అని అర్థము; మరియు

(యఫ్) "ఆస్తి అంతరణ"లో ఆస్తిలోని ఏదేని హితమును అంతరణ చేయుట మరియు ఆ ఆస్తిపై ఏదేని ప్రభారమును ఏర్పరచుట చేరియుండును.

(2) ఈ చట్టములో ఉపయోగింపబడి ఇందు ఇంతకు పూర్వము నిర్వచింపబడక, సివిలు ప్రక్రియా స్మృతి, 1908లో నిర్వచింపబడిన పదములు, పదబంధములు, సదరు స్మృతిలో వాటికి ఈయబడిన అర్థములనే కలిగియుండును. 1908 లోని 5వ చట్టము.

## భాగము I.

## న్యాయస్థానము యొక్క సంఘటన మరియు అధికారములు.

దివాలా విషయక అధికారిత.

3. (1) జిల్లా న్యాయస్థానములు ఈ చట్టము క్రింద అధికారిత కలిగిన న్యాయస్థానములై ఉండును:

అయితే, రాజ్యప్రభుత్వము రాజపత్రములో అధిసూచన ద్వారా ఒక జిల్లా న్యాయస్థానమునకు అధీనస్థమైన ఏదేని న్యాయస్థానములో ఏదేని తరగతికి చెందిన కేసులలో అధికారితను వినిహితము చేయవచ్చును; అట్లు వినిహితము చేయబడిన ఏదేని న్యాయస్థానము తన అధికారిత యొక్క స్థానిక హద్దులలో ఈ చట్టము క్రింద జిల్లా న్యాయస్థానముతో సమవర్తి అధికారిత కలిగియుండును.

(2) ఈ చట్టపు ప్రయోజనముల కొరకు లఘు వ్యాజ్య న్యాయస్థానమును జిల్లా న్యాయస్థానమునకు అధీనస్థమైనదిగా భావించవలెను.

దివాలాలో ఉత్పన్నమగు ప్రశ్నలన్నిటిని నిర్ణయించుటకు న్యాయస్థానమునకు అధికారము.

4. (1) ఈ చట్టపు నిబంధనలకు లోబడి, హక్కుమూలమునకు లేక పూర్వికతకు సంబంధించినవైనను లేక ఎటువంటి స్వభావపువైనను శాసనిక విషయములు ఇమిడియున్నవైనను సాంగతిక విషయములు ఇమిడియున్నవైనను న్యాయస్థానము సంజ్ఞానములోనికి వచ్చు ఏదేని దివాలా కేసులో ఉత్పన్నమగునట్టి లేక అట్టి ఏదేని కేసులో పూర్తి న్యాయమును చేకూర్చుటకు లేక ఆస్తిని పూర్తి పంపిణీచేయుటకు నిర్ణయము నొసగుట ఉపయుక్తమని లేక అవశ్యకమని న్యాయస్థానము భావించునట్టి ప్రశ్నలన్నింటిపై నిర్ణయము నొసగుటకు, న్యాయస్థానమునకు సంపూర్ణ అధికారము ఉండును.

(2) ఈ చట్టపు నిబంధనలకు లోబడి, మరియు తత్సమయమున అమలులో నున్నట్టి ఏదేని ఇతర శాసనములో ఏమియున్నప్పటికినీ అట్టి ప్రతియొక నిర్ణయము, ఒక వైపున ఋణస్థునకు, ఋణస్థుని సంపదకు, మరొక వైపున అతనిపై లేక అతని సంపదపై క్లెయిముదారులందరకు మరయు వారి ద్వారానైనను వారి క్రిందనైనను వారిలో ఎవరి ద్వారానైనను లేక ఎవరి క్రిందనైనను క్లెయిముచేయు వ్యక్తులందరికి మధ్య, సకల ప్రయోజనముల కొరకు అంతిమమైనదియు అవశ్యపాలనీయమైనదియు అయిఉండును.

(3) ఉపపరిచ్ఛేదము (1)లో నిర్దేశించినట్టి స్వభావముగల ఏదేని ప్రశ్నపై నిర్ణయము నొసగుట ఉపయుక్తమని లేక ఆవశ్యకమని న్యాయస్థానము భావించనప్పుడు, అయితే ఋణస్థునికి ఏదేని ఆస్తిలో విక్రయించదగినట్టి హితము ఉన్నదని విశ్వసించుటకు కారణమున్నయెడల, న్యాయస్థానము ఇంకెట్టి పరిశీలన చేయకుండనే, అట్టి హితమును తాను సబబని తలచునట్టి రీతిగా మరియు అట్టి షరతులకు లోబడి, విక్రయించవచ్చును.

న్యాయస్థానముల సాధారణ అధికారములు.

5. (1) న్యాయస్థానము తన ఆరంభిక సివిలు అధికారితను వినియోగించుటలో ఏ అధికారములను కలిగియున్నదో మరియు ఏ ప్రక్రియను అనుసరించుచున్నదో ఈ చట్టము క్రింది చర్యల విషయములో ఈ చట్టపు నిబంధనలకు లోబడి, ఆ అధికారములనే కలిగియుండును మరియు ఆ ప్రక్రియనే అనుసరించవలెను.

(2) ఉన్నత న్యాయస్థానములు మరియు జిల్లా న్యాయస్థానములు, సివిలు దావాల విషయములలో ఏ ఏ అధికారములను కలిగియున్నవో మరియు ఏ ఏ ప్రక్రియను అనుసరించుచున్నవో పైన చెప్పినదానికి లోబడి, తమకు అధీనస్థమైన న్యాయస్థానములలో ఈ చట్టము క్రింది చర్యల విషయములో గల ఆ అధికారములనే కలిగియుండును మరియు ఆ ప్రక్రియనే అనుసరించవలెను.

## భాగము 2.

## దివాలా కార్యము మొదలుకొని ఉన్మోచన అగు వరకు చర్యలు.

### దివాలా కార్యములు.

6. (1) ఋణస్థుడు ఈ క్రింది సందర్భములలో ప్రతిదానిలోను దివాలా కార్యమును చేసినవాడగును; అవేవనగా:- దివాలా కార్యములు.

(ఏ) భారతదేశము లోపలగాని ఇతర చోట గాని తన యావదాస్తిని లేక తన యావదాస్తిలో చాలవరకు సాధారణముగా తన ఋణదాతల మేలుకొరకై మూడవ వ్యక్తికి అంతరణ చేసినచో;

(బి) భారతదేశము లోపల గాని, ఇతర చోటగాని తన ఆస్తిని లేక అందలి ఏదేని భాగమును తన ఋణదాతల హక్కులను విఫలము చేయు లేక జాప్యమునకు గురి చేయు ఉద్దేశ్యముతో అంతరణ చేసినచో;

(సి) భారతదేశము లోపల గాని, ఇతర చోటగాని తన ఆస్తిని లేక అందలి ఏదేని భాగమును, తాను దివాలాదారుగా న్యాయ నిర్ణయము చేయబడినచో ఈ చట్టము క్రింద లేక తత్సమయమున అమలులోనున్న ఏదేని ఇతర అధిశాసనము క్రింద కపట పూర్వక అగ్రిగణ్యత చూపునదిగా ప్రభావశూన్యమగునట్టి అంతరణ చేసినచో;

(డి) తన ఋణదాతల హక్కులను విఫలముచేయు లేక జాప్యమునకు గురి చేయు ఉద్దేశ్యముతో-

(i) ఈ చట్టము విస్తరించు రాజ్యక్షేత్రముల అవలకు వెళ్లిపోయినచో లేక అట్టి రాజ్యక్షేత్రముల అవల ఉండిపోయినచో;

(ii) తన నివాస గృహమును లేక మామూలు వర్తక స్థలమును విడిచి వెళ్లిపోయినచో లేక ఇతర విధముగా అచట లేకుండినచో;

(iii) తనతో ఋణదాతలు సంసూచనలు జరుపకుండునట్లు కనబడకుండా దాగి ఉంటున్నచో;

(ఈ) అతని ఆస్తి ఏదైనను డబ్బు చెల్లింపు కొరకు ఏదేని న్యాయస్థానపు డిక్రీని అమలుపరచుటలో విక్రయించబడినచో;

(యఫ్) ఈ చట్టపు నిబంధనల క్రింద దివాలాదారుగా న్యాయనిర్ణయము చేయబడుటకై అర్జీ పెట్టుకున్నచో;

(జీ) తన ఋణముల చెల్లింపును నిలిపివేసినానని లేక నిలిపివేయనున్నానని తన ఋణదాతలలో ఎవరికైనను నోటీసు ఇచ్చినచో; లేక

(హెచ్) డబ్బు చెల్లింపుకొరకై ఏదేని న్యాయస్థానపు డిక్రీని అమలుపరచుటలో అతడు కారావాసమునందు ఉంచబడినచో.

(2) ఉపపరిచ్ఛేదము (1) యొక్క నిబంధనలకు భంగము లేకుండా, ఋణస్థునికి విరుద్ధముగా (అంతిమమైన మరియు అమలు నిలుపుదల చేయబడని డిక్రీ లేక ఉత్తరువు అయియుండి) డబ్బు చెల్లింపు కొరకైన డిక్రీ లేక ఉత్తరువు పొందినట్టి ఋణదాత (ఈ పరిచ్ఛేదములో ఇటు పిమ్మట దివాలా నోటీసుగా నిర్దేశించబడినట్టి) ఒక నోటీసును ఋణస్థుడికి, ఉపపరిచ్ఛేదము (3)లో నిబంధించినట్లుగా జారీలు చేసినచో మరియు ఆ ఋణస్థుడు ఆ నోటీసును అందు నిర్దిష్టపరచిన కాలావధి

అయితే, ఋణస్థుడు దివాలా నోటీసును త్రోసిపుచ్చుటకు ఉపపరిచ్ఛేదము (5) క్రింద దరఖాస్తు చేసినయెడల-

(ఏ) జిల్లా న్యాయస్థానము అట్టి దరఖాస్తును అనుమతించినచో, అతడు ఈ ఉపపరిచ్ఛేదము క్రింద దివాలా కార్యము చేసినట్లు భావింపబడరాదు;

(బి) జిల్లా న్యాయస్థానము అట్టి దరఖాస్తును తిరస్కరించినచో, ఆ దరఖాస్తు తిరస్కరించబడిన తేదీన లేక దివాలా నోటీసులో దానిని పాటించుటకు నిర్దిష్టపరచినట్టి కాలావధి ముగిసినప్పుడు, ఇందు ఏది తరువాతదియగునో అప్పుడు, అతడు దివాలా కార్యము చేసినట్లు భావింపబడవలెను:

అంతేకాక, శాశ్వతముగా గాని, తాత్కాలికముగా గాని, భారతదేశము వెలుపల నివసించుచున్న ఋణస్థునికి దివాలా నోటీసును, అందుకుగాను ఋణదాత జిల్లా న్యాయస్థానపు అనుజ్ఞ పొందిననే తప్ప, తామీలు చేయరాదు.

(3) ఉపపరిచ్ఛేదము (2) క్రింది దివాలా నోటీసు-

(ఏ) విహిత ప్రరూపములో ఉండవలెను;

(బి) విహిత రీతిగా తామీలు చేయబడవలెను;

(సి) డిక్రీ లేక ఉత్తరువు క్రింద బాకీ ఉన్న మొత్తమును నిర్దిష్టపరచి దానిని చెల్లించుమని లేక అట్టి మొత్తము చెల్లింపుకొరకై ఋణదాత లేక అతని ఏజెంటు తృప్తి చెందునట్లుగా ప్రతిభూతిని ఇవ్వుమని ఋణస్థుని కోరవలెను;

(డి) దానిని పాటించుటకు, అది తామీలు చేయబడిన పిమ్మట ఒక మాసమునకు తక్కువ కానట్టి కాలావధిని లేక శాశ్వతముగా గాని తాత్కాలికముగాగాని భారతదేశము వెలుపల నివసించుచున్న ఋణస్థునికి అది తామీలు చేయబడవలసియున్నచో, అట్టి నోటీసును తామీలుచేయుటకు అనుజ్ఞ నొసగు జిల్లా న్యాయస్థానపు ఉత్తరువు ద్వారా నిర్దిష్టపరచబడునట్టి (ఒక మాసమునకు తక్కువ కాకుండ) కాలావధిని నిర్దిష్టపరచవలెను;

(ఈ) ఆ నోటీసును పాటించనిచో కలుగు పరిణామములను వివరించవలెను.

(4) దివాలా నోటీసు ఏదియు, దానిలో డిక్రీ లేక ఉత్తరువు క్రింద బాకీయున్నట్టి మొత్తముగా నిర్దిష్టపరచినట్టి పైకము వాస్తవముగా బాకీయున్న దాని కంటె ఎక్కువగా ఉన్నదను కారణమున మాత్రమే-ఆ దివాలా నోటీసులో దానిని పాటించుటకు నిర్దిష్టపరచినట్టి కాలావధిలోపల ఋణస్థుడు ఆ దివాలా నోటీసులో నిర్దిష్టపరచబడినట్టి పైకము, డిక్రీ లేక ఉత్తరువు క్రింద బాకీ ఉన్న మొత్తముతో సరి పోవునదిగా లేదని ఋణదాతకు నోటీసు ఇచ్చిననే తప్ప,- శాసనమాన్యతలేనిదిగా భావింపబడరాదు:

అయితే, ఋణస్థుడు పైన చెప్పినట్టి నోటీసు ఏదియు ఈయనిచో, దివాలా నోటీసులో వాస్తవముగ బాకీయున్న మొత్తము సరిగా నిర్దిష్టపరచబడియుండినట్లయితే ఆ నోటీసును పాటించినట్లు అయియుండెడి చర్యను దానిని పాటించుటకు అందు నిర్దిష్టపరచినట్టి కాలావధిలోపల అతడు తీసుకొనినచో, ఆ దివాలా నోటీసును అతడు పాటించినట్లు భావింపబడవలెను.

(5) దివాలా నోటీసు తామీలు చేయబడిన ఎవరేని వ్యక్తి, దానిని పాటించుటకు అందు నిర్దిష్టపరచినట్టి కాలావధిలోపల, ఈ క్రింద తెలిపిన ఆధారములలో దేనిపై గాని ఆ దివాలా నోటీసును త్రోసిపుచ్చవలసినదిగా, జిల్లా న్యాయస్థానమునకు దరఖాస్తు చేయవచ్చును, అవేవనగా:-

(ఏ) డిక్రీ లేక ఉత్తరువు క్రింద బాకీయున్న మొత్తమునకు సమానమైనట్టి లేక అంతకంటె అధికముగా నున్నట్టి ఎదిరి క్లెయిము, లేక ముజరా క్లెయిము ఋణదాతపై అతనికి ఉన్నది మరియు దానిని అతడు తత్సమయమున అమలులోనున్న ఏదేని శాసనము క్రింద ఆ డిక్రీ లేక ఉత్తరువు చేయబడిన దావాలో గాని చర్యలో గాని క్లెయిము చేయజాలకుండెను.

(బీ) ఋణగ్రస్తతా పరిహారమునకై నిబంధించు ఏదేని శాసనము క్రింద ఆ డిక్రీని లేక ఉత్తరువును రద్దు చేయించుటకు అతనికి హక్కు ఉన్నది, మరియు–

(i) ఆ డిక్రీ లేక ఉత్తరువును రద్దుచేయవలసినదిగా అట్టి శాసనము క్రింద సమర్థ ప్రాధికారి సమక్షమున దరఖాస్తు చేసియున్నాడు; లేక

(ii) అట్టి దరఖాస్తు చేయుటకు అనుమతించిన కాలావధి ముగియలేదు.

(సీ) దరఖాస్తు చేసినట్టి తేదీన ఖండము (బీ)లో నిర్దేశించబడినట్టి ఏదేని శాసనపు నిబంధనల క్రింద ఆ డిక్రీని లేక ఉత్తరువును అమలుపరచుటకు వీలులేదు.

<u>విశదీకరణ</u>:– ఈ పరిచ్ఛేద ప్రయోజనముల కొరకు, ఎవరేని ఏజెంటు చేసిన కార్యము యజమాని చేసిన కార్యమగును.

## <u>అర్జీ</u>.

*అర్జీ మరియు న్యాయ నిర్ణయము.*

7. ఈ చట్టములో నిర్దిష్టపరచిన షరతులకు లోబడి, ఋణస్థుడు దివాలా కార్యము చేసినచో ఋణదాతగాని, ఋణస్థుడుగాని దివాలా అర్జీని సమర్పించవచ్చును; న్యాయస్థానము అట్టి అర్జీపై అతనిని దివాలాదారుగా న్యాయనిర్ణయము చేయుచు (ఇందు ఇటు పిమ్మట న్యాయనిర్ణయపు ఉత్తరువు అనబడు) ఉత్తరువును చేయవచ్చును.

<u>విశదీకరణ</u>:– ఋణస్థుడు అర్జీని సమర్పించుటను, ఈ పరిచ్ఛేదపు భావములో దివాలా కార్యముగా భావించవలెను; అట్టి అర్జీపై న్యాయస్థానము న్యాయనిర్ణయ ఉత్తరువును చేయవచ్చును.

*దివాలా చర్యల నుండి నిగమములు (కార్పొరేషనులు) మొదలైన వాటి మినహాయింపు.*

8. ఏదేని నిగమము (కార్పొరేషను)పై గాని తత్సమయమున అమలులోనున్న ఏదేని అధిశాసనము క్రింద రిజిస్టరు చేయబడిన ఏదేని అసోసియేషనుపై గాని, కంపెనీపై గాని దివాలా అర్జీ ఏదియు సమర్పించబడరాదు.

*ఋణదాత అర్జీని ఏ షరతులపై పెట్టుకొనవచ్చును.*

9. (1) ఋణస్థునిపై దివాలా అర్జీని సమర్పించుటకు–

(ఏ) ఋణస్థుడు ఋణదాతకు బాకీ ఉన్న ఋణము లేక అర్జీలో ఇద్దరు లేక అంతకు ఎక్కువ మంది ఋణదాతలు చేరియున్నచో అట్టి ఋణదాతలకు బాకీ ఉన్న ఋణముల వెరశి మొత్తము అయిదు వందల రూపాయలు అయిననే తప్ప; మరియు

(బీ) ఋణము వెంటనే గాని భవిష్యత్తులో ఒక నిశ్చిత సమయమున గాని చెల్లింపదగు పరినిర్ధారిత పైకము అయిననే తప్ప; మరియు

(సీ) అర్జీకి ఆధారమైనట్టి దివాలా కార్యము, అర్జీని సమర్పించుటకు పూర్వము మూడు మాసముల లోపల జరిగియుండిననే తప్ప–

ఋణదాతకు హక్కు ఉండదు:

అయితే ఖండము (సీ)లో నిర్దిష్టపరచిన మూడు మాసముల కాలావధి న్యాయస్థానము మూసియున్న దినమున ముగిసినయెడల, ఆ దివాలా అర్జీని న్యాయస్థానము తిరిగి తెరవబడు దినమున సమర్పించవచ్చును.

(2) అర్జీ పెట్టుకొను ఋణదాత ప్రతిభూతి పొందిన ఋణదాత అయినచో, అతడు తన అర్జీలో, ఋణస్థుడు దివాలాదారుగా న్యాయ నిర్ణయము చేయబడిన సందర్భములో ఋణదాతల మేలుకొరకై తన ప్రతిభూతిని వదలుకొనుటకు సిద్ధముగా నున్నానని తెలియజేయవలెను, లేక ప్రతిభూతి విలువను గూర్చిన అంచనా ఈయవలెను. అట్లు అంచనా ఇచ్చిన సందర్భములో, అతనికి రావలసిన బాకీలో అట్లు అంచనా ఇచ్చిన విలువను తీసివేయగా మిగిలిన దాని మేరకు ప్రతిభూతి పొందని ఋణదాత అయియుండిన ఎట్లో అట్లే అర్జీ పెట్టుకొనిన ఋణదాతగా అతనిని చేర్చవచ్చును,

ఋణస్థుడు అర్జీని ఏ షరతులపై పెట్టుకొనవచ్చును.

10. (1) ఋణస్థుడు తన ఋణములను చెల్లించలేకుండి-

(ఏ) తన ఋణములు అయిదు వందల రూపాయల మొత్తము అయియున్ననే తప్ప, లేక

(బీ) డబ్బు చెల్లింపు కొరకై ఏదేని న్యాయస్థానపు డిక్రీని అమలుపరచుటలో అతడు అరెస్టు చేయబడి లేక కారావాసములో ఉంచబడియున్ననే తప్ప, లేక

(సీ) అట్టి డిక్రీని అమలుపరచుటలో అతని ఆస్తిపై జప్తు ఉత్తరువు చేయబడి అమలునందుండియున్ననే తప్ప,-

దివాలా అర్జీని సమర్పించుటకు ఋణస్థునికి హక్కు ఉండదు.

1909 లోని 3వ చట్టము.

(2) ఏ ఋణస్థుని విషయములో ప్రెసిడెన్సీ పట్టణముల దివాలా చట్టము, 1909 క్రింద చేయబడినదైనను ఈ చట్టము క్రింద చేయబడినదైనను న్యాయనిర్ణయ ఉత్తరువు, అతడు తన ఉన్మోచనకై దరఖాస్తు చేయనందున లేక అట్టి దరఖాస్తుకు సంబంధించి తరువాయి చర్య తీసికొననందున రద్దు చేయబడినదో ఆ ఋణస్థునికి, ఆ న్యాయ నిర్ణయ ఉత్తరువును రద్దు చేసిన న్యాయస్థానపు అనుజ్ఞ లేకుండ, దివాలా అర్జీని సమర్పించుటకు హక్కు ఉండదు. అట్టి న్యాయస్థానము అనుజ్ఞను, ఋణస్థుడు ఏదేని యుక్తమైన కారణముచేత దరఖాస్తు చేయలేక పోయినాడని లేక సందర్భానుసారముగా అట్టి దరఖాస్తుకు సంబంధించి తరువాయి చర్య తీసికొనలేక పోయినాడని, లేక ఆ అర్జీలోని ఏ సంగతులపై న్యాయ నిర్ణయ ఉత్తరువు చేయ బడినదో వాటి కంటె సారత: భిన్నమైన సంగతులపై ఆ అర్జీ సమర్పించబడినదని న్యాయస్థానము తృప్తి చెందిననే తప్ప, మంజూరు చేయరాదు.

అర్జీని ఏ న్యాయ స్థానమునకు సమర్పించవలెను.

11. ప్రతియొక దివాలా అర్జీని, ఋణస్థుడు సాధారణముగా నివసించునట్టి లేక వర్తకమును సాగించుచున్నట్టి లేక లాభము పొందుటకై స్వయముగా పనిచేయు చున్నట్టి లేక అతడు అరెస్టు చేయబడినచో లేక కారావాసము నందుంచబడినచో అతడు అభిరక్షలో ఉన్నట్టి ఏదేని స్థానిక ప్రాంతములో ఈ చట్టము క్రింద అధికారిత కలిగిన న్యాయస్థానములో సమర్పించవలెను:

అయితే, అపీలు లేక పునరీక్షణ అధికారితను వినియోగించు ఏ న్యాయస్థానము గాని, సమర్పించవలసిన స్థలమును గూర్చిన ఎట్టి ఆక్షేపణయు-అర్జీని ఆకర్షించిన న్యాయస్థానములో సాధ్యమైనంత శీఘ్రముగా అట్టి ఆక్షేపణ చేయబడిననే తప్ప మరియు తత్పరిణామముగా న్యాయము చేకూరకుండిననే తప్ప, అంగీకరించరాదు.

అర్జీ సత్యాపనము.
1908 లోని 5వ చట్టము.

12. ప్రతి దివాలా అర్జీ వ్రాతమూలకముగా ఉండవలెను; మరియు దావా పత్రములను సంతకము చేయుటకు, సత్యాపనము చేయుటకు సివిలు ప్రక్రియా స్మృతి, 1908లో విహితపరచబడిన రీతిగా అవి సంతకము చేయబడి, సత్యాపనము చేయబడవలెను.

అర్జీలోని విషయములు.

13. (1) ఋణస్థుడు సమర్పించిన ప్రతియొక దివాలా అర్జీలో ఈ క్రింది వివరములు ఉండవలెను; అవేవనగా:-

(ఏ) ఋణస్థుడు తన ఋణములను చెల్లింపలేకున్నాడను కథనము;

(బీ) అతడు సాధారణముగా నివసించుచున్నట్టి లేక వర్తకమును సాగించుచున్నట్టి లేక లాభము పొందుటకై స్వయముగా పనిచేయుచున్నట్టి స్థలము, లేక అతడు అరెస్టు చేయబడినచో లేక కారావాసము నందుంచబడినచో, అతడు అభిరక్షలో నున్నట్టి స్థలము;

(సీ) ఏ న్యాయస్థానపు ఉత్తరువు ననుసరించి అతడు అరెస్టు చెయబడినాడో లేక కారావాసము నందుంచబడినాడో లేక ఏ న్యాయస్థానము అతని ఆస్తి జప్తు కొరకు ఉత్తరువు చేసినదో అట్టి న్యాయస్థానము (ఏదేని ఉన్నచో) ఏ డిక్రీ విషయములో అట్టి ఏదేని ఉత్తరువు చేయబడినదో ఆ డిక్రీ వివరములతోపాటు;

(డీ) అతనికి తెలిసియున్నంత మేరకు, లేక యుక్తమైన జాగ్రత్త లేక తత్పరత వహించినచో తెలుసుకొనుటకు వీలున్నంత మేరకు అతని ఋణదాతల పేర్లు మరియు నివాసములతోపాటు, అతనిపై గల ధన సంబంధమైన క్లెయిములన్నిటి మొత్తములు మరియు వివరములు;

(ఈ) అతని యావదాస్తి యొక్క మొత్తము మరియు వివరములు; వాటితో పాటు-

(i) డబ్బుతో కూడియుండని అట్టి యావదాస్తి విలువను గూర్చిన నిర్దిష్ట వివరణ;

(ii) ఏదేని అట్టి ఆస్తి ఉన్న స్థలము లేక స్థలములు; మరియు

(iii) సివిలు ప్రక్రియా స్మృతి, 1908 ద్వారా గాని, తత్సమయమున అమలులోనున్న ఏదేని ఇతర అధిశాసనము ద్వారా గాని, డిక్రీని అమలుపరచుటలో జప్తు మరియు విక్రయమునకు గురియగుట నుండి మినహాయింపబడినట్టి (అతని లెక్క పుస్తకములు కాని) వివరములు చేరియున్నంత మేరకు తప్ప, అట్టి యావదాస్తిని, న్యాయస్థానము వశము నందుంచుటకు అతని సంసిద్ధతను తెలుపు ప్రఖ్యానము. 1908 లోని 5వ చట్టము

(యఫ్) ఋణస్థుడు పూర్వము ఎప్పుడైనను దివాలాదారుగా న్యాయ నిర్ణయము చేయబడుటకు అర్జీ పెట్టుకొనియున్నాడా అను కథనము మరియు (అట్టి అర్జీని పెట్టుకొనియున్నయెడల)-

(i) అట్టి అర్జీ కొట్టివేయబడినచో, అది కొట్టివేయబడుటకు గల కారణములు, లేక

(ii) ఋణస్థుడు దివాలాదారుగా న్యాయనిర్ణయము చేయబడినచో, ఏదేని పూర్వ న్యాయనిర్ణయము రద్దు చేయబడినదా, అట్లయినచో, దానికిగల ఆధారముతో సహా, దివాలాను గూర్చిన సంక్షిప్త వివరములు.

(2) ఋణదాతచే లేక ఋణదాతలచే సమర్పించబడిన ప్రతియొక దివాలా అర్జీలో ఋణస్థుని గురించి ఉపపరిచ్ఛేదము (1) యొక్క ఖండము (బీ)లో నిర్దిష్టపరచబడిన వివరములను పొందుపరచవలెను, మరియు

(ఏ) అట్టి ఋణస్థుడు చేసిన దివాలా కార్యము; అది చేయబడిన తేదీతో సహా; మరియు

(బీ) అట్టి ఋణస్థునిపై అతనికి లేక వారికి గల ధనసంబంధమైన క్లెయిము లేక క్లెయిముల మొత్తము మరియు వివరములు,

కూడ నిర్దిష్టపరచవలెను,

**అర్జీల ఉపసంహరణ.**

14. ఋణస్థునిచే సమర్పించబడినదైనను ఋణదాతచే సమర్పించబడినదైనను ఏ అర్జీ గాని న్యాయస్థానపు అనుజ్ఞ లేకుండ ఉపసంహరింపబడరాదు.

**అర్జీల ఏకీకరణ.**

15. ఒకే ఋణస్థునిపై రెండు లేక అంత కంటె ఎక్కువ దివాలా అర్జీలు సమర్పించబడినయెడల లేక సంయుక్త ఋణస్థులపై వేరువేరు అర్జీలు సమర్పించబడిన యెడల, న్యాయస్థానము తాను సబబనితలచునట్టి నిబంధనలపై ఆ చర్యలను లేక వాటిలో వేటినైనను ఏకీకరించవచ్చును.

**చర్యలను నడుపుటను మార్చుటకు అధికారము.**

16. అర్జీదారు తన అర్జీపై తగు తత్పరతతో వ్యవహరించనియెడల, న్యాయ స్థానము అర్జీ పెట్టుకొను ఋణదాత విషయములో, ఈ చట్టము ద్వారా అపేక్షితమైన మొత్తమునకు ఋణస్థుడు ఋణపడియున్నట్టి ఎవరేని ఇతర ఋణదాతను అతనికి బదులుగా ఉంచవచ్చును.

**ఋణస్థుడు మరణించిన మీదట చర్యల కొనసాగింపు.**

17. ఎవరిచే, లేక ఎవరిపై దివాలా అర్జీ సమర్పించబడినదో ఆ ఋణస్థుడు మరణించినచో, ఆ విషయములోని చర్యలను, న్యాయస్థానము అన్యథా ఆదేశించిననే తప్ప, ఋణస్థుని ఆస్తిని రాబట్టుటకును, పంపిణీ చేయుటకును ఆవశ్యకమైనంత మేరకు కొనసాగించవచ్చును.

**అర్జీ స్వీకరణకు ప్రక్రియ.**

**1908 లోని 5వ చట్టము.**

18. దావా పత్రములను స్వీకరించు విషయములో సివిలు ప్రక్రియా స్మృతి, 1908లో పేర్కొనబడిన ప్రక్రియనే, అది వర్తించవలసియున్నంతమేరకు దివాలాఅర్జీ విషయములోను అనుసరించవలెను.

**అర్జీని స్వీకరించినమీదట ప్రక్రియ.**

19. (1) దివాలాఅర్జీని స్వీకరించినయెడల, న్యాయస్థానము ఆ అర్జీని ఆకర్ణించుటకు తేదీని నియతముచేయుచు ఉత్తరువు చేయవలెను.

(2) ఋణదాతలకు, ఉపపరిచ్ఛేదము (1) క్రింద ఉత్తరువు నోటీసును విహితపరచబడినట్టి రీతిలో ఈయవలెను.

(3) ఋణస్థుడు అర్జీదారుకానిచో, ఉపపరిచ్ఛేదము (1) క్రింది ఉత్తరువు నోటీసును సమనులు తామీలు చేయుటకై నిబంధించిన రీతిలో అతనిపై తామీలు చేయవలెను.

**మధ్యకాలీన రిసీవరు నియామకము.**

**1908 లోని 5వ చట్టము.**

20. న్యాయస్థానము అర్జీని స్వీకరించుచు ఉత్తరువు చేయునప్పుడు, ఋణస్థుని ఆస్తికి, లేక అందలి ఏదేని భాగమునకు ఒక మధ్యకాలీన రిసీవరును నియమించవచ్చును మరియు ఋణస్థుడు అర్జీదారు అయినప్పుడు సాధారణముగా అట్టి రిసీవరును నియమించవలెను; మరియు అట్టి ఆస్తిని లేక అందలి ఏదేని భాగమును వెంటనే స్వాధీనము చేసుకొనవలసినదిగా అతనిని ఆదేశించవచ్చును. అందు మీదట, సివిలు ప్రక్రియా స్మృతి, 1908 క్రింద నియమింపబడిన రిసీవరుకు ఒసగదగిన వాటిలో న్యాయస్థానము ఆదేశించునట్టి అధికారములు ఆ మధ్యకాలీన రిసీవరుకు ఉండును. మధ్యకాలీన రిసీవరు అట్లు నియమింపబడనిచో, న్యాయస్థానము ఆ తదుపరి ఎప్పు డైనను న్యాయనిర్ణయము చేయుటకు పూర్వము అట్టి నియామకము చేయవచ్చును; మరియు ఈ పరిచ్ఛేదపు నిబంధనలు తదనుసారముగా వర్తించును.

**ఋణస్థునిపై మధ్యకాలీన చర్యలు.**

21. అర్జీని స్వీకరించుచు ఉత్తరువు చేయునపుడు లేక ఆ తదుపరి ఎప్పుడైనను న్యాయనిర్ణయము చేయుటకు పూర్వము న్యాయస్థానము, తనంత తానుగా గాని లేక ఎవరేని ఋణదాత పెట్టుకొనిన అర్జీపై గాని ఈ క్రింది ఉత్తరువులలో ఒకటి గాని లేక అంతకు ఎక్కువ ఉత్తరువులు గాని చేయవచ్చును, అవేవనగా:–

(1) అర్జీపై అంతిమ ఉత్తరువులు చేయబడువరకు ఋణస్థుడు తన హాజరు కొరకు యుక్తమైన ప్రతిభూతి నీయవలెనని ఉత్తరువు చేయవచ్చును; మరియు అట్టి ప్రతిభూతి నీయనియెడల అతనిని సివిలు కారాగారములో నిరోధించవలెనని ఆదేశించ వచ్చును;

(2) సివిలు ప్రక్రియా స్మృతి, 1908, ద్వారా గాని తత్సమయమున అమలులో 1908 లోని
నున్న ఏదేని ఇతర అధిశాసనము ద్వారా గాని డిక్రీని అమలుపరచుటలో జప్తుకు 5వ చట్టము.
మరియు విక్రయమునకు గురియగుట నుండి మినహాయించబడిన (అతని లెక్క పుస్తకములు కాని) వివరములు కానట్టి, ఋణస్థుని స్వాధీనములో లేక అతని నియంత్రణాధీనములో గల యావదాస్తిని, లేక అందలి ఏదేని భాగమును వాస్తవముగ అభిగ్రహించి జప్తు చేయవలెనని ఉత్తరువు చేయవచ్చును.

(3) ఋణస్థుణ్ని అరెస్టు చేయుటకు జామీనుతో గాని జామీను లేకుండా గాని వారంటు జారీచేయుటకు ఉత్తరువు చేయవచ్చును మరియు అర్జీ పరిష్కరించ బడువరకు అతనిని సివిలు కారాగారములో నిరోధించవలెనని గాని, ప్రతిభూతిని గూర్చి యుక్తమైన మరియు ఆవశ్యకమైన నిబంధనలపై అతనిని విడుదల చేయవలెనని గాని ఆదేశించవచ్చును:

అయితే, ఋణస్థుడు అతని ఋణదాతల హక్కులను విఫలము చేయు లేక వారిని జాప్యమునకు గురిచేయు లేక న్యాయస్థానపు ఏదేని ఆదేశికను తప్పించుకొను ఉద్దేశముతో–

(i) న్యాయస్థానపు అధికారిత యొక్క స్థానిక హద్దులలో నుండి పరారు అయినాడని లేక వెడలిపోయినాడని, లేక అట్టి హద్దులలో నుండి పరారు కానున్నాడని లేక వెడలిపోనున్నాడని లేక వాటికి వెలుపల ఉంటున్నాడని; లేక

(ii) ఆకర్ణన సమయములో అతని ఋణదాతలకు ఉపయోగపడగల ఏదేని దస్తావేజును లేక పైన తెలిపిన వివరములుకానట్టి అతని ఆస్తిలోని ఏదేని భాగమును వెల్లడిచేయలేదని, లేక దాచియుంచినాడని, నాశము చేసినాడని, అంతరణ చేసినాడని, లేక అట్టి హద్దుల నుండి తొలగించినాడని లేక దాచనున్నాడని, నాశము చేయనున్నాడని, అంతరణ చేయనున్నాడని, లేక అట్టి హద్దుల నుండి తొలగించనున్నాడని

న్యాయస్థానము తృప్తిచెందిననే తప్ప, ఖండము (2) లేక ఖండము (3) క్రింద ఉత్తరువు చేయబడరాదు.

22. అర్జీని స్వీకరించుచు ఉత్తరువు చేయబడిన మీదట, ఋణస్థుడు లెక్క ఋణస్థుల
పుస్తకములన్నిటిని దాఖలు చేయవలెను; అటు పిమ్మట ఎప్పుడైనను న్యాయస్థానముచే కర్తవ్యములు.
లేక రిసీవరుచే కోరబడునట్టి లేక విహితపరచబడునట్టి, అతని ఆస్తి వివరణ పట్టికలను, అతని ఋణదాతల యొక్కయు, ఋణస్థుల యొక్కయు, క్రమముగా వారికి చెల్లించ వలసిన మరియు వారి నుండి రావలసిన బాకీలయొక్కయు జాబితాలను ఇవ్వవలెను, అతని ఆస్తి విషయములో లేక అతని ఋణదాతల విషయములో అట్టి పరీక్షకు సమర్పించ వలెను, న్యాయస్థానము లేక రిసీవరు సమక్షమున అట్టి సమయములందు హాజరు కావలెను, అట్టి పత్రములను నిష్పాదించవలెను, మరియు సాధారణముగా అతని ఆస్తి విషయములో అన్ని కార్యములను, పనులను చేయవలెను.

23. (1) అర్జీని స్వీకరించుచు ఉత్తరువు చేయునపుడు లేక ఆ తదుపరి ఋణస్థుని
ఎప్పుడైనను న్యాయనిర్ణయము చేయుటకు పూర్వము, ఋణస్థుడు డబ్బు చెల్లింపు విడుదల.
కొరకై ఏదేని న్యాయస్థానము ఇచ్చిన డిక్రీని అమలుపరచుటలో అరెస్టు చేయబడి యున్నచో లేక కారావాసము నందుంచబడియున్నచో ప్రతిభూతిని గూర్చి యుక్తమైన [illegible]

(2) ఈ పరిచ్ఛేదము క్రింద విడుదల చేయబడిన ఎవరేని వ్యక్తిని ఎప్పుడైనను మరల అరెస్టు చేయుటకు, అతడు ఎవరి అభిరక్ష నుండి విడుదల చేయబడినాడో వారి అభిరక్షకు అతనిని తిరిగి అప్పగించుటకు న్యాయస్థానము ఉత్తరువు చేయవచ్చును.

(3) ఈ పరిచ్ఛేదము క్రింద ఏదేని ఉత్తరువు చేయునపుడు న్యాయస్థానము అందుకుగల కారణములను వ్రాసియుంచవలెను.

ఆకర్ణనలో ప్రక్రియ.

24. (1) అర్జీని ఆకర్ణించుటకై నియతము చేయబడిన దినమున, లేక ఆకర్ణన వాయిదా వేయబడినట్టి ఏదేని తదుపరి దినమున, న్యాయస్థానము ఈ క్రింది విషయములను రుజువు చేయుమని కోరవచ్చును, అవేవనగా:-

(ఏ) అర్జీని సమర్పించుటకు ఋణదాతకు లేక సందర్భానుసారముగా ఋణస్థునికి హక్కు ఉన్నది:

అయితే, ఋణస్థుడు అర్జీదారు అయినచో, అతడు తన ఋణములను చెల్లించుటకు తన అశక్తతను రుజువు చేసుకొను నిమిత్తము దానిని విశ్వసించుటకు ప్రథమ దృష్ట్యా నమ్మదగు ఆధారములు గలవని న్యాయస్థానము తృప్తిచెందునట్టి రుజువును మాత్రమే ఈయవలెనని అతనిని కోరవలెను మరియు అట్లు తృప్తిచెందినపుడు న్యాయస్థానమునకు దానిపై ఇంక ఎట్టి సాక్ష్యమును ఆకర్ణించవలసిన బాధ్యత ఉండదు;

(బీ) ఋణదాతచే అర్జీ సమర్పించబడిన మీదట ఋణస్థుడు హాజరుకానిచో, ఆ అర్జీని స్వీకరించుచు చేసిన ఉత్తరువు నోటీసు అతనికి తామీలు చేయబడినది; మరియు

(సీ) ఋణస్థుడు చేసినట్లు చెప్పబడిన దివాలా కార్యమును అతడు చేసినాడు.

(2) న్యాయస్థానము ఋణస్థుడు హాజరైయున్నచో అతని నడవడిని, వ్యవహారములను, ఆస్తిని గూర్చి, ఆకర్ణన సమయమున హాజరైనట్టి ఋణదాతల ఎదుట అతనిని పరీక్ష చేయవలెను, అందు మీదట ఋణస్థుడిని ప్రశ్నించుటకు ఋణదాతలకు హక్కు ఉండును.

(3) న్యాయస్థానము, అర్జీని సముచితముగా పరిష్కరించుటకు తనకు ఆవశ్యకమనిపించునట్టి ఏదేని సాక్ష్యమును దాఖలు చేయుటకు పర్యాప్తమైన కారణము చూపబడినచో ఋణస్థునికి లేక ఎవరేని ఋణదాతకు గడువును ఈయవలెను.

(4) న్యాయాధీశుడు, ఋణస్థుని పరీక్ష సారాంశము యొక్కయు, ఇవ్వబడిన ఏదేని ఇతర వాగ్రూప సాక్ష్యము యొక్కయు జ్ఞాపనను తయారుచేయవలెను; అది కేసు రికార్డులో భాగమైయుండును.

అర్జీని కొట్టివేయుట.

25. (1) ఋణదాతచే సమర్పించబడిన అర్జీ విషయములో, అర్జీని సమర్పించుటకు అతనికి హక్కు కలదను, లేక అర్జీని స్వీకరించుచు చేయబడిన ఉత్తరువు నోటీసును ఋణస్థునికి తామీలు చేయబడినదను లేక చేసినట్లు చెప్పబడిన దివాలా కార్యము చేయబడినదను రుజువుతో న్యాయస్థానము తృప్తి చెందనియెడల, లేక ఋణస్థుడు తన ఋణములు చెల్లించు సామర్థ్యత కలిగియున్నాడని, లేక ఇతర పర్యాప్తమైన ఏదేని కారణము వలన ఉత్తరువేదియు చేయకూడదని న్యాయస్థానమును తృప్తి పరచినయెడల న్యాయస్థానము ఆ అర్జీని కొట్టివేయవలెను.

(2) ఋణస్థునిచే సమర్పించబడిన అర్జీ విషయములో, ఆ అర్జీని సమర్పించు

26. (1) ఋణదాతచే సమర్పించబడిన అర్జీ 25వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) క్రింద కొట్టివేయబడి, ఆ అర్జీ నిస్సారమైనదని లేక వేసరించుటకు సమర్పించ బడినదని న్యాయస్థానము తృప్తిచెందినయెడల, ఋణస్థుడు దరఖాస్తు చేసిన మీదట న్యాయస్థానము, ఆ అర్జీ వలన మరియు దానిపై చర్యలవలన ఋణస్థునికైన వ్యయమునకు లేక హానికిగాను ఒక వేయి రూపాయలకు మించకుండ యుక్తమైన నష్టపరిహారమని తాను భావించిన మొత్తమును అతనికి ఋణదాత ఈయవలెనని అధినిర్ణయము చేయవచ్చును; అట్టి మొత్తమును అది జరిమానా అయియుండిన ఎట్లో అట్లే వసూలు చేయవచ్చును.

నష్టపరిహారము యొక్క అధినిర్ణయము.

(2) ఈ పరిచ్ఛేదము క్రింద చేసిన అధినిర్ణయము, అట్టి అర్జీ మరియు దానిపై చర్యల విషయములో నష్టపరిహారమునకైవేయు ఏదేని దావాకు అడ్డంకిఅగును.

## న్యాయ నిర్ణయ ఉత్తరువు.

27. (1) న్యాయస్థానము అర్జీని కొట్టివేయనిచో, అది న్యాయ నిర్ణయ ఉత్తరువును చేయవలెను మరియు ఋణస్థుడు తన ఉన్మోచన కొరకు ఎంత కాలావధి లోపల దరఖాస్తు చేయవలెనో అందు నిర్దిష్టపరచవలెను.

న్యాయనిర్ణయ ఉత్తరువు.

(2) ఋణస్థుడు తన ఉన్మోచన కొరకు దరఖాస్తు చేయవలసియుండు కాలావధిని పర్యాప్తమైన కారణము చూపబడినచో న్యాయస్థానము పొడిగించవచ్చును; అట్టి సందర్భములో, అది సబబని తలచునట్టి రీతిగా ఆ ఉత్తరువు నోటీసును ప్రచురించవలెను.

28. (1) న్యాయ నిర్ణయ ఉత్తరువు చేయబడిన మీదట, దివాలాదారు, తన ఆస్తిని రాబట్టుకొనుటలోను, విక్రయపు రాబడిని తన ఋణదాతలకు పంపిణీచేయుటలోను తన శక్తిమేరకు సహాయపడవలెను.

న్యాయనిర్ణయ ఉత్తరువు యొక్క ప్రభావము.

(2) న్యాయ నిర్ణయ ఉత్తరువు చేయబడిన మీదట, దివాలాదారు యావదాస్తి ఇందు ఇటు పిమ్మట నిబంధించినట్లు న్యాయస్థానములో గాని రిసీవరులో గాని నిహితమగును, మరియు అది ఋణదాతల మధ్య విభజింపబడదగినదగును; అటు పిమ్మట, ఈ చట్టములో నిబంధించినట్లు తప్ప, ఈ చట్టము క్రింద రుజువు చేయదగిన ఏదేని ఋణము విషయములో దివాలాదారు ఋణపడియున్నట్టి ఏ ఋణదాతకు గాని ఆ ఋణము విషయములో దివాలా చర్యలు నడుచుచుండగా, దివాలాదారు ఆస్తిపట్ల ఎట్టి ప్రత్యుపాయము ఉండదు లేదా అతడు న్యాయస్థానము అనుజ్ఞతో తప్ప మరియు న్యాయస్థానము విధించునట్టి నిబంధనలపై తప్ప ఏదేని దావాను గాని ఇతర శాసనబద్ధ చర్యనుగాని ప్రారంభించరాదు.

(3) ఉపపరిచ్ఛేదము (2) యొక్క ప్రయోజనముల కొరకు, ఏ అర్జీపై ఉత్తరువు చేయబడినదో ఆ అర్జీ సమర్పించబడిన తేదీన, దివాలాదారు యొక్క వర్తకములో గాని వ్యాపారములో గాని, వాస్తవిక సొంతదారు సమ్మతితోను మరియు అనుజ్ఞతోను, అతడు వాటి సొంతదారని చెప్పబడెడి పరిస్థితులలో అతని స్వాధీనము, ఆదేశాధీనము లేక వ్యయనాధీనములో ఉన్న సరుకులన్నిటిని దివాలాదారు ఆస్తిగా భావించవలెను.

(4) న్యాయ నిర్ణయ ఉత్తరువు చేసిన తేదీ తరువాత మరియు దివాలాదారును ఉన్మోచన చేయుటకు పూర్వము అతనిచే ఆర్జించబడిన లేక అతనికి సంక్రమించిన

... గాని రిసీవరులో గాని నిహితమగును,

(5) ఈ పరిచ్ఛేద ప్రయోజనముల కొరకు, దివాలాదారు ఆస్తిలో, సివిలు ప్రక్రియా స్మృతి, 1908 ద్వారా గాని తత్సమయమున అమలులోనున్న ఏదేని ఇతర అధిశాసనము ద్వారా గాని డిక్రీని అమలుపరచుటలో జప్తుకు మరియు విక్రయమునకు గురియగుట నుండి మినహాయించబడిన (లెక్క పుస్తకములు కానట్టి) ఏదేని ఆస్తి చేరియుండదు.

1908 లోని 5వ చట్టము.

(6) ఈ పరిచ్ఛేదములో నున్నదేదియు, ఎవరేని ప్రతిభూతి పొందిన ఋణదాత తన ప్రతిభూతిని, ఈ పరిచ్ఛేదము చేయబడియుండనిచో ఏ రీతిగా దానిని రాబట్టు కొనుటకు లేక దానిపట్ల వ్యవహరించుటకు అతనికి హక్కు ఉండియుండెడిదో ఆ రీతిగానే, రాబట్టుకొనుటకు లేక వ్యవహరించుటకు అతనికి గల అధికారమునకు భంగము కలిగించదు.

(7) న్యాయ నిర్ణయ ఉత్తరువు యొక్క సంబంధము మరియు దాని ప్రభావము, అది ఏ అర్జీపై చేయబడినదో ఆ అర్జీ సమర్పింపబడినట్టి తేదీ నుండి ఉండును.

దివాలాదారు ఆస్తిలో కొన్ని అర్హతలు చేరియుండుట.

28-ఏ. దివాలాదారు ఆస్తిలో, అతని దివాలా ప్రారంభమున లేక అతని ఉన్మోచనకు పూర్వము తన మేలుకొరకు దివాలాదారుచే, ఆ ఆస్తిలో లేక దానిపై లేక దాని విషయములో వినియోగించదగియుండెడి అధికారములన్నిటిని వినియోగించుటకును, వాటిని వినియోగించుట కొరకై చర్యలు తీసుకొనుటకును గల అర్హత చేరియుండును మరియు ఎల్లప్పుడు చేరియున్నట్లు భావింపబడవలెను;

అయితే, ఈ పరిచ్ఛేదములో నున్నదేదియు, సమర్థ న్యాయస్థానముచే అంతిమ నిర్ణయముచేయదగు విషయమైయుండి ప్రొవిన్షియల్ దివాలా (సవరణ) చట్టము, 1948 యొక్క ప్రారంభమునకు పూర్వము, 60వ పరిచ్ఛేదము క్రింద వ్యవహరించుచు న్యాయస్థానముచే లేక రిసీవరుచే లేక కలెక్టరుచే జరుపబడినట్టి దివాలాదారు ఆస్తి యొక్క ఏదేని విక్రయము, తాకట్టు, లేక ఇతర అంతరణకు భంగము కలిగించదు:

అంతేకాక మద్రాసు రాజ్యములో 1942 జూలై 28వ దినమునకు పిమ్మట మరియు ప్రొవిన్షియల్ దివాలా (సవరణ) చట్టము, 1948 ప్రారంభమగుటకు పూర్వము జరుపబడిన అట్టి ఏదేని ఆస్తి విక్రయము, తాకట్టు, లేక ఇతర అంతరణ విషయమున దివాలాదారు ఆస్తిలో, ఈ పరిచ్ఛేదములోని ఏదేని కారణముచేత, ఈ పరిచ్ఛేదములో నిర్దేశించిన అతని అర్హత చేరియున్నట్లు భావింపబడరాదు.

నడుచుచున్న చర్యల నిలుపుదల.

29. ఋణస్థునిపై దావా గాని, ఇతర చర్య గాని నడుచుచున్నట్టి ఏదేని న్యాయస్థానము, ఈ చట్టము క్రింద అతనికి వ్యతిరేకముగా న్యాయ నిర్ణయ ఉత్తరువు చేయబడినదని రుజువైనమీదట, ఆ చర్యలను నిలిపి వేయవచ్చును లేక అట్టి న్యాయస్థానము విధించునట్టి నిబంధనలపై కొనసాగించుటకు అనుమతించవచ్చును.

న్యాయనిర్ణయ ఉత్తరువు యొక్క ప్రచురణ.

30. దివాలాదారు పేరు, చిరునామా, మరియు వర్ణన, న్యాయ నిర్ణయ తేదీ, ఋణస్థుడు తన ఉన్మోచనకై ఎంత కాలావధి లోపల దరఖాస్తు చేయవలెనో, మరియు ఏ న్యాయస్థానముచే న్యాయ నిర్ణయము చేయబడినదో తెలుపుచు న్యాయ నిర్ణయ ఉత్తరువు నోటీసును రాజపత్రములోను, విహితపరచబడినట్టి ఇతర రీతిగాను ప్రచురించవలెను.

## న్యాయనిర్ణయ ఉత్తరువు పరిణామముగ చర్యలు.

రక్షణ ఉత్తరువు;

31. (1) ఎవరి విషయములో న్యాయ నిర్ణయ ఉత్తరువు చేయబడినదో ఆ దివాలాదారు ఎవరైనను, రక్షణ కొరకు న్యాయస్థానమునకు దరఖాస్తు చేసుకొన

(2) రక్షణ ఉత్తరువు ఋణస్థుని ఋణములన్నింటికి గాని వాటిలో న్యాయస్థానము సముచితమని తలచునట్టి వేటికైనను గాని వర్తించవచ్చును మరియు న్యాయస్థానము ఆదేశించునట్టి సమయము నుండి ప్రారంభమగును మరియు అట్టి కాలము పాటు ప్రభావము కలిగియుండును; న్యాయస్థానము సబబని తలచునట్లు దానిని ప్రతిసంహరించవచ్చును లేక నవీకరించవచ్చును.

(3) రక్షణ ఉత్తరువు ఏ ఋణమునకు వర్తించునో ఆ ఋణము కొరకు అరెస్టు చేయబడకుండ, లేక కారాగారములో నిరోధించబడకుండ అట్టి ఉత్తరువు దివాలాదారును రక్షించును; అట్టి ఉత్తరువులోని నిబంధనలకు వ్యతిరేకముగా అరెస్టు చేయబడిన లేక నిరోధించబడిన ఎవరేని దివాలాదారు విడుదల చేయబడుటకు హక్కు కలిగియుండును:

అయితే, అట్టి ఉత్తరువు ప్రతిసంహరించబడినయెడల లేక న్యాయ నిర్ణయము రద్దు చేయబడినయెడల, అట్టి ఉత్తరువు ఏదియు ఎవరేని ఋణదాత హక్కులకు భంగకరముగా అమలుకాదు.

(4) ఏ ఋణదాతయైనను, హాజరగుటకును, రక్షణ ఉత్తరువు మంజూరు చేయబడుటను వ్యతిరేకించుటకును హక్కు కలిగియుండును.

32. న్యాయ నిర్ణయ ఉత్తరువు చేయబడిన పిమ్మట ఎప్పుడైనను ఎవరేని ఋణదాత గాని, రిసీవరు గాని దరఖాస్తు చేసిన మీదట న్యాయస్థానము, ఈ చట్టము ద్వారా లేక ఈ చట్టము క్రింద ఋణస్థునిపై విధించబడిన లేక విధించబడగల ఏదేని బాధ్యతను తప్పించుకొను ఉద్దేశముతో ఆ ఋణస్థుడు, తన అధికారిత యొక్క స్థానిక హద్దులలో నుండి పరారు అయినాడని లేక వెళ్ళిపోయినాడని తాను విశ్వసించుటకు కారణమున్నచో, అతని అరెస్టుకు వారంటు జారీ చేయుటకు ఉత్తరువు చేయవచ్చును మరియు అతడు తన సమక్షమున హాజరైన మీదట, లేక తీసుకొని రాబడిన మీదట, అతడు అట్టి ఉద్దేశముతో పరారు అయినాడని లేక వెళ్ళిపోయినాడని తాను తృప్తి చెందినచో, న్యాయస్థానము, ప్రతిభూతిని గూర్చి యుక్తమైనట్టి లేక అవశ్యకమైనట్టి నిబంధనలపై అతనిని విడుదల చేయుటకు ఉత్తరువు చేయవచ్చును లేక అట్టి ప్రతిభూతిని సమకూర్చనిచో అతనిని, మూడు మాసముల దాక ఉండగల కాలావధికి సివిలు కారాగారములో నిరోధించవలెనని ఆదేశించవచ్చును. న్యాయ నిర్ణయమునకు పిమ్మట అరెస్టు చేయుటకు అధికారము.

33. (1) ఈ చట్టము క్రింద న్యాయ నిర్ణయ ఉత్తరువు చేయబడినప్పుడు, ఈ చట్టము క్రింద రుజువు చేయదగిన ఋణముల విషయములో దివాలాదారు యొక్క ఋణదాతలమని చెప్పుకొను వ్యక్తులందరు, తమ తమ ఋణముల విషయములో వాటి డబ్బు మొత్తమునకు సాక్ష్యమును వాటి వివరములను దాఖలుచేసి రుజువుచేయవలెను; అట్టి ఋణముల విషయములో దివాలాదారు యొక్క ఋణదాతలుగా రుజువు చేసుకున్న వ్యక్తులను, అట్టి ఋణముల మొత్తము డబ్బును న్యాయస్థానము ఉత్తరువు ద్వారా నిర్ధారణ చేయవలెను; మరియు అట్టి వ్యక్తుల యొక్కయు ఋణముల యొక్కయు అనుసూచిని రూపొందించవలెను: ఋణదాతల అనుసూచి.

అయితే, ఏదేని ఋణము విలువను సముచితముగా అంచనా వేయుటకు వీలుకాదని న్యాయస్థానము అభిప్రాయపడినచో న్యాయస్థానము అట్లని ఒక ఉత్తరువు చేయవచ్చును; అందు మీదట ఆ ఋణము అనుసూచిలో చేర్చబడరాదు.

(2) అట్టి ప్రతి అనుసూచి యొక్క నకలును న్యాయస్థానములో అంటించవలెను.

ఏదేని ఋణదాత దివాలాదారుని ఉన్మోచనకు

చేయదగినదైయుండి అనుసూచిలో చేర్చబడని ఏదేని ఋణము విషయములో ఒక ఋణదాతగా తన పేరు అనుసూచిలో చేర్చబడవలెనని ఆదేశించు ఉత్తరువు కొరకు న్యాయ స్థానమునకు దరఖాస్తు చేయవచ్చును; ఆ న్యాయస్థానము, రిసీవరుకును, తమ ఋణములను రుజువు చేసుకొన్న ఇతర ఋణదాతలకును నోటీసులు తామీలు చేయించి, వారి ఆక్షేపణలు (ఏవైనా ఉన్నచో) వాటిని ఆకర్ణించి ఆ దరఖాస్తును అనుమతించ వచ్చును లేక తిరస్కరించవచ్చును.

ఈ చట్టము క్రింద రుజువు చేయదగిన ఋణములు.

34. (1) ఋణముల విలువను సముచితముగా అంచనా వేయుటకు వీలుకాదను ఆధారముపై అనుసూచిలో చేర్చబడని ఋణములు మరియు కాంట్రాక్టు కారణమున గాని న్యాసభంగము కారణమున గాని కాకుండ ఇతర విధముగ ఉత్పన్నమగు పరినిర్ధారితముకాని నష్టపరిహారముల స్వభావపు అర్థ్యర్థనలు ఈ చట్టము క్రింద రుజువు చేయదగియుండవు.

(2) ఉపపరిచ్ఛేదము (1)లో నిబంధించినట్లు తప్ప, దివాలాదారుగా న్యాయ నిర్ణయము చేయబడినప్పుడు ఋణస్థుడు లోనైయున్నట్టి లేక అట్టి న్యాయ నిర్ణయపు తేదీకి పూర్వము కలిగిన ఏదేని బాధ్యత కారణముగా అతడు తన ఉన్మోచనకు పూర్వము లోనగునట్టి ప్రస్తుత లేక భవిష్యత్, నిశ్చిత లేక సమాశ్రిత ఋణములు, మరియు దాయిత్వములన్నియు, ఈ చట్టము క్రింద రుజువు చేయబడదగిన ఋణములుగా భావింపబడవలెను.

## న్యాయనిర్ణయము యొక్క రద్దు.

దివాలా న్యాయ నిర్ణయమును రద్దుచేయు అధికారము.

35. ఋణస్థుడిని దివాలాదారుగా న్యాయ నిర్ణయము చేసియుండవలసినది కాదని న్యాయస్థానము అభిప్రాయపడినయెడల లేక దివాలాదారు ఋణములు పూర్తిగా చెల్లింప బడినవని న్యాయస్థానము తృప్తిచెందునట్లు రుజువు చేయబడినయెడల, ఋణస్థుడు, లేక హితము కలిగిన ఎవరేని ఇతర వ్యక్తి దరఖాస్తు చేసిన మీదట న్యాయస్థానము, వ్రాతమూలకమైన ఉత్తరువు ద్వారా న్యాయనిర్ణయమును రద్దు చేయవలెను మరియు న్యాయస్థానము తనంత తానుగాని రిసీవరు, లేక ఋణదాత దరఖాస్తుచేసిన మీదట గాని 10వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) యొక్క నిబంధనల కారణముగా అర్జీపెట్టు కొనుటకు హక్కులేని ఋణస్థుని అర్జీపై చేయబడిన ఏదేని న్యాయ నిర్ణయమును న్యాయస్థానము రద్దు చేయవచ్చును.

న్యాయ నిర్ణయము యొక్క సమవర్తి ఉత్తరువులలో ఒక దానిని రద్దుచేయు అధికారము.

36. న్యాయ నిర్ణయ ఉత్తరువు చేయబడిన ఏదేని కేసులో అదే ఋణస్థునిపై మరొక న్యాయస్థానములో దివాలా చర్యలు నడుచుచున్నవనియు ఋణస్థుని ఆస్తి, అట్టి ఇతర న్యాయస్థానముచే మరింత సౌలభ్యముతో పంపిణీ చేయబడవచ్చునని అట్టి ఉత్తరువు చేసిన న్యాయస్థానము సమక్షమున రుజువు చేయబడినచో ఆ న్యాయస్థానము ఆ న్యాయ నిర్ణయమును రద్దు చేయవచ్చును లేక దానిపై గల చర్యలన్నిటిని నిలిపివేయవచ్చును.

రద్దు చేయబడిన మీదట చర్యలు.

37. (1) న్యాయ నిర్ణయము రద్దు చేయబడినయెడల, న్యాయస్థానముచే లేక రిసీవరుచే తగు రీతిగా జరుపబడిన ఆస్తి విక్రయములు, వ్యయనములు, మరియు చెల్లింపులన్నియు అంతకు ముందు చేయబడిన కార్యములన్నియు శాసనమాన్యమైన వగును. కాని పైన చెప్పిన దానికి లోబడి, దివాలాదారుగా న్యాయ నిర్ణయము చేయబడిన ఋణస్థుని ఆస్తి, న్యాయస్థానము నియమించునట్టి వ్యక్తియందు నిహిత మగును లేక అట్టి నియామకము జరగనిచో, న్యాయస్థానము వ్రాతమూలకమైన ఉత్తరువు ద్వారా ప్రఖ్యానించినట్టి షరతులు (ఏవైనా ఉన్నచో) వాటిపై ఆ ఆస్తిలో

(2) న్యాయ నిర్ణయమును రద్దుచేయు ప్రతి ఉత్తరువు యొక్క నోటీసును రాజపత్రములోను మరియు విహితపరచబడునట్టి ఇతర రీతిగాను ప్రచురించవలెను.

## రాజీలు మరియు ఏర్పాటు పథకములు.

38. (1) న్యాయనిర్ణయ ఉత్తరువుచేయబడిన పిమ్మట, ఎప్పుడైననుఋణస్థుడు తన ఋణముల తీరుదలకు రాజీ ప్రతిపాదనను గాని తన వ్యవహారముల ఏర్పాటు పథకపు ప్రతిపాదనను గాని సమర్పించినయెడల, ఆ ప్రతిపాదనను పరిశీలించుటకు న్యాయస్థానము ఒక తేదీని నియతము చేయవలెను మరియు విహితపరచబడిన రీతిలో ఋణదాతలందరికి నోటీసును జారీచేయవలెను. రాజీలు మరియు ఏర్పాటు పథకములు.

(2) ఆ ప్రతిపాదనను పర్యాలోచించిన మీదట, తమ ఋణములు రుజువై యుండి స్వయముగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరైయున్న ఋణదాతలందరిలో సంఖ్యాపరముగా అధిక సంఖ్యాకులును, విలువ పరముగా నాలుగింట మూడు వంతుల మంది ఆ ప్రతిపాదనను అంగీకరించుటకు తీర్మానించినచో, అది ఋణదాతలందరిచే తగు రీతిగా అంగీకరించబడినట్లు భావించవలెను.

(3) సవరణ సర్వసాధారణముగా ఋణదాతలందరి మేలుకొరకు ఉద్దేశించబడినదని న్యాయస్థానము అభిప్రాయపడినచో, ఋణస్థుడు తన ప్రతిపాదనలోని నిబంధనలను ఆ సమావేశములో సవరించవచ్చును.

(4) రిసీవరు నియమించబడినచో, ఆ రిసీవరు యొక్క నివేదికను ఆకర్ణించిన పిమ్మట, మరియు ఎవరేని ఋణదాతచేగాని అతని తరఫున గాని చేయబడిన ఏవేని ఆక్షేపణలను పర్యాలోచించిన పిమ్మట, ఆ ప్రాతిపాదనలోని నిబంధనలు యుక్తముగాలేవని లేక సర్వసాధారణముగ ఋణదాతలందరి మేలుకొరకు ఉద్దేశింపబడినవికావని న్యాయస్థానము అభిప్రాయపడినచో, ఆ ప్రతిపాదనను ఆమోదించుటకు న్యాయస్థానము నిరాకరించవచ్చును.

(5) ఏ సంగతులను రుజువు చేసినచో న్యాయస్థానము, దివాలాదారు యొక్క ఉన్మోచనను నిరాకరించవలసి ఉండునో, లేదా తాత్కాలికముగా నిలుపుదలచేయవలసి ఉండునో లేదా దానికి షరతులు పెట్టవలసి ఉండునో అట్టి ఏవేని సంగతులు రుజువు చేయబడినచో న్యాయస్థానము, ఆ ప్రతిపాదనలో ఋణస్థుని సంపదపై రుజువు చేయదగిన అప్రతిభూతఋణములన్నింటిపై రూపాయిలో ఆరు అణాలకు తక్కువ కాకుండ చెల్లింపు కొరకు యుక్తమైన ప్రతిభూతిని సమకూర్చిననే తప్ప, న్యాయస్థానము ఆ ప్రతిపాదనను ఆమోదించుటకు నిరాకరించవచ్చును.

(6) దివాలాదారుని ఆస్తి పంపిణీలో అట్లు చెల్లింపబడవలెనని ఆదేశించబడిన ఋణములన్నిటిని ఇతర ఋణముల కంటె పూర్వికతతో చెల్లించవలెనను నిబంధనలేని ఏ రాజీనిగాని, పథకమును గాని న్యాయస్థానము ఆమోదించరాదు.

(7) ఏదేని ఇతర కేసులో న్యాయస్థానము ప్రతిపాదనను ఆమోదించవచ్చును లేక ఆమోదించుటకు నిరాకరించవచ్చును.

39. న్యాయస్థానము ప్రతిపాదనను ఆమోదించినచో, ఆ నిబంధనలను న్యాయస్థానము ఉత్తరువులో పొందుపరచవలెను మరియు న్యాయనిర్ణయ ఉత్తరువును రద్దు చేయవలెను, దానికి 37వ పరిచ్ఛేదపు నిబంధనలు వర్తించును మరియు ఋణదాతలందరు, ఋణస్థుడి నుండి తమకు రావలసినదైయుండి ఈ చట్టము క్రింద రుజువు చేయదగిన ఏదేని [illegible] ఆమోదముపై ఉత్తరువు.

ఋణస్థుడిని దివాలాదారుగా తిరిగి న్యాయ నిర్ణయము చేయుటకు అధికారము.

40. రాజీని లేక పథకమునుసరించి చెల్లించవలసిన ఏదేని కిస్తు చెల్లింపులో వ్యతిక్రమము జరుపబడినచో లేక ఆ రాజీ గాని, పథకము గాని అన్యాయము లేక అనుచితమైన జాప్యము లేకుండ అమలుజరగదని, లేక న్యాయస్థానపు ఆమోదము కపటముతో పొందబడినదని న్యాయస్థానమునకు తోచినచో, న్యాయస్థానము తాను సబబని తలచినచో ఆ ఋణస్థుడిని దివాలాదారుగా తిరిగి న్యాయ నిర్ణయముచేసి, ఆ రాజీ లేక పథకము క్రింద లేక దాని ననుసరించి తగు రీతిగా చేయబడిన ఏదేని అంతరణ, లేక చెల్లింపు లేక తగురీతిగా చేయబడిన దేనిశాసనమాన్యతకైనను భంగము లేకుండ ఆ రాజీనిగాని పథకమునుగాని రద్దు చేయవచ్చును. ఎవరేని ఋణస్థుడు ఈ పరిచ్ఛేదము క్రింద దివాలాదారుగా తిరిగి న్యాయ నిర్ణయము చేయబడినయెడల, అట్లు తిరిగి న్యాయ నిర్ణయము చేయబడిన తేదీకి పూర్వము చేయబడినట్లు ఇతర విషయములలో రుజువు చేయదగిన ఋణములన్నియు దివాలాలో రుజువు చేయదగి యుండును.

## ఉన్మోచన.

ఉన్మోచన.

41. (1) ఋణస్థుడు, న్యాయ నిర్ణయ ఉత్తరువు చేయబడిన పిమ్మట ఎప్పుడైనను ఉన్మోచన ఉత్తరువు కొరకు న్యాయస్థానమునకు దరఖాస్తు చేయవచ్చును మరియు న్యాయస్థానము నిర్దిష్టపరచిన కాలావధి లోపల అట్టి దరఖాస్తు చేయవలెను; న్యాయస్థానము అట్టి దరఖాస్తును మరియు దానిపై చేయబడు ఏవేని ఆక్షేపణలను ఆకర్ణించుటకు ఒక తేదీని నియతము చేయవలెను. దానికి సంబంధించిన నోటీసును విహిత రీతిలో ఈయవలెను.

(2) ఈ పరిచ్ఛేదపు నిబంధనలకు లోబడి, న్యాయస్థానము, ఎవరేని ఋణదాత చేసిన ఆక్షేపణను, మరియు రిసీవరు నియమింపబడినచో, రిసీవరు యొక్క నివేదికను, పర్యాలోచించిన పిమ్మట,-

(ఏ) సంపూర్ణ ఉన్మోచనకై ఉత్తరువును మంజూరు చేయవచ్చును లేక నిరాకరించవచ్చును; లేక

(బీ) ఆ ఉత్తరువు అమలును నిర్దిష్ట కాలము వరకు నిలిపివేయవచ్చును; లేక

(సీ) దివాలాదారుకు అటు తరువాత రావలసినవగు ఏవేని సంపాదనల లేక ఆదాయము విషయములో లేక దివాలాదారు ఆ తరువాత ఆర్జించిన ఆస్తి విషయములో ఏవేని షరతులకు లోబడి, ఉన్మోచన ఉత్తరువును మంజూరు చేయవచ్చును.

న్యాయస్థానము సంపూర్ణ ఉన్మోచనను నిరాకరించవలసిన కేసులు.

42. (1) న్యాయస్థానము ఈ క్రింది ఏవేని సంగతులు రుజువైన మీదట 41వ పరిచ్ఛేదము క్రింద సంపూర్ణ ఉన్మోచన ఉత్తరువును మంజూరు చేయుటకు నిరాకరించవలెను, అవేవనగా:-

(ఏ) దివాలాదారు సంపత్తి అతని అప్రతిభూత దాయిత్వముల మొత్తములో రూపాయికి ఎనిమిది అణాలకు సమానమగు విలువ చేయదను సంగతి, న్యాయముగా తనకు ఉత్తర దాయిత్వము ఆపాదించజాలని పరిస్థితుల వలన ఏర్పడినదని అతడు న్యాయస్థానమును తృప్తిపరచిననే తప్ప,- దివాలాదారు సంపత్తి అతని అప్రతిభూత దాయిత్వముల మొత్తములో రూపాయికి ఎనిమిది అణాలకు సమానమగు విలువచేయదు;

(బీ) దివాలాదారు సాగించెడి వర్తకములో సాధారణము మరియు సముచితము అగునట్టియు, అతడు దివాలా తీయుటకు అవ్యవహితపూర్వము మూడు సంవత్సరముల

(సీ) దివాలాదారు తాను దివాలా తీసినట్లు తెలిసికొనిన పిమ్మట వ్యాపారమును కొనసాగించినాడు;

(డీ) దివాలాదారు ఈ చట్టము క్రింద రుజువు చేయదగిన ఏదేని ఋణము తీసికొను సమయమున, దానిని తాను చెల్లించగలనని ఆశించుటకు (దానిని రుజువు చేయు భారము అతనిపై ఉండును) యుక్తమైన లేక సంభావ్యమైన ఆధారమేదియు లేకుండ అట్టి ఋణము తీసికొనినాడు;

(ఈ) దివాలాదారు, సంపత్తిలో కలిగిన నష్టమును గురించి లేక తన దాయిత్వములను తీర్చుటకు సంపత్తిలో కలిగిన ఏదేని లోటును గురించి తృప్తికరముగా లెక్కచూపలేదు,

(యఫ్). దివాలాదారు అవివేకమైన మరియు సంకటకరమైన సట్టా వ్యవహారముల ద్వారా లేక సమర్థనీయము గాని ఆడంబర జీవనము ద్వారా లేక జూదము ద్వారా లేక తన వర్తక వ్యవహారములలో దోషయుతమైన ఉపేక్ష ద్వారా తననుతాను దివాలాదారుగా చేసుకున్నాడు లేక తాను దివాలాదారు అగు స్థితి ఏర్పడునట్లు చేసినాడు;

(జీ) అర్జీని సమర్పించుటకు పూర్వము మూడు మాసముల లోపల దివాలాదారు, తన ఋణములు చెల్లించవలసినవైనపుడు వాటిని చెల్లింపజాలకుండి, తన ఋణదాతలలో ఎవరికైనను అనుచితమైన అగ్రగణ్యత నిచ్చినాడు;

(హెచ్) దివాలాదారు పూర్వము ఏదేని సందర్భములో దివాలాదారుగా న్యాయ నిర్ణయము చేయబడినాడు, లేక తన ఋణదాతలతో రాజీ లేక ఏర్పాటు చేసుకొన్నాడు;

(ఐ) దివాలాదారు తన ఆస్తిని లేక అందలి ఏదేని భాగమును దాచినాడు లేక తొలగించినాడు, లేక ఏదేని ఇతర కపటమునకు లేక కపటపూర్వక న్యాసభంగమునకు దోషియైనాడు:

(2) ఈ పరిచ్ఛేద ప్రయోజనముల కొరకు, రిసీవరు యొక్క నివేదికను సాక్ష్యముగా భావించవలెను; మరియు న్యాయస్థానము దానిలోగల ఏదేని కథనమును సరియైనదేనని పురోభావన చేయవచ్చును.

(3) దివాలాదారు ఉన్మోచనను తాత్కాలికముగా నిలుపుదలచేయు, లేక దానికి షరతులుపెట్టు అధికారములను ఏకకాలములో వినియోగించవచ్చును:

43. (1) ఋణస్థుడు, ఉన్మోచన కొరకైన తన దరఖాస్తును ఆకర్ణించుటకు నియతము చేయబడిన తేదీన, లేక న్యాయస్థానము ఆదేశించునట్టి ఏదేని తదుపరి దినమున హాజరు కానిచో లేక న్యాయస్థానము నిర్దిష్టపరచిన కాలావధి లోపల ఋణస్థుడు, ఉన్మోచన ఉత్తరువు కొరకు దరఖాస్తు చేయనిచో న్యాయస్థానము, న్యాయ నిర్ణయ ఉత్తరువును రద్దు చేయవచ్చును లేక తాను సబబని తలచునట్టి ఇతర ఉత్తరువును చేయవచ్చును, న్యాయ నిర్ణయము అట్లు రద్దు చేయబడినచో, 37వ పరిచ్ఛేదపు నిబంధనలు వర్తించును. ఉన్మోచనకొరకు దరఖాస్తు చేయబడనియెడల న్యాయ నిర్ణయము రద్దుచేయ బడుట.

(2) ఋణస్థుడు ఈ చట్టపు నిబంధనల క్రింద అభిరక్ష నుండి విడుదల చేయబడి ఉపపరిచ్ఛేదము (1) క్రింద న్యాయ నిర్ణయ ఉత్తరువు రద్దుచేయబడిన యెడల, న్యాయస్థానము తాను సబబని తలచినచో, ఋణస్థుడిని, అతని పూర్వపు అభిరక్షకు తిరిగి పంపవచ్చును మరియు అట్టి అభిరక్షకు ఋణస్థుడు తిరిగి పంపబడినట్టి కారాగారపు బాధ్యత వహించిన అధికారి, ఆ ఋణస్థుడిని, తిరిగి పంపబడుట ననుసరించి తన అభిరక్షలోకి తీసుకొనవలెను; అందు మీదట న్యాయనిర్ణయ

ఉత్తరువు ఏదియు చేయబడకుండిన ఎట్లో అట్లే పైన చెప్పబడిన విడుదల సమయమున అట్టి ఋణస్థుని శరీరము విషయములో అమలులో ఉండియున్నట్టి ఆదేశికలన్నియు ఇంకను అతనిపై అమలులో నున్నట్లు భావింపబడవలెను.

ఉన్మోచన ఉత్తరువు యొక్క ప్రభావము.

44. (1) ఉన్మోచన ఉత్తరువు వలన, దివాలాదారు—

(ఏ) ప్రభుత్వమునకు బాకీ ఉన్న ఏదేని ఋణము నుండి;

(బీ) అతడు పక్షకారుగ ఉండి ఏదేని కపటముతో లేక కపటముతో కూడిన న్యాసభంగముతో ఏ ఋణమునకు లేక దాయిత్వమునకు గురియైనాడో అట్టి ఏదేని ఋణము లేక దాయిత్వము నుండి;

(సీ) అతడు పక్షకారుగ ఉండి ఏదేని కపటముతో ఏ ఋణమును లేక దాయిత్వమును అతడు అమలుకాకుండ చేసుకొనినాడో అట్టి ఏదేని ఋణము లేక దాయిత్వము నుండి,

(డీ) క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1898 యొక్క 488వ పరిచ్ఛేదము క్రింద చేయబడిన భరణపోషణ ఉత్తరువు క్రింది ఏదేని దాయిత్వము నుండి,

నిర్ముక్తుడు కాడు.

(2) ఉపపరిచ్ఛేదము (1) ద్వారా వేరు విధముగా నిబంధింపబడినట్లు తప్ప, ఉన్మోచన ఉత్తరువు వలన దివాలాదారు ఈ చట్టము క్రింద రుజువు పరచదగిన ఋణములన్నిటి నుండి నిర్ముక్తుడు కాడు

(3) అర్జీని సమర్పించు తేదీన దివాలాదారుతో భాగస్థుడుగ లేక సహ ట్రస్టీగా ఉన్న లేక అతనితో సంయుక్తముగా బద్ధుడైయున్న లేక అతనితో ఏదేని సంయుక్త కాంట్రాక్టు చేసికొనిన ఎవరేని వ్యక్తి లేక అతనికి హామీదారుగ ఉండిన ఎవరేని వ్యక్తి, ఉన్మోచన ఉత్తరువు వలన నిర్ముక్తుడు కాడు.

## భాగము 3.

## ఆస్తి వ్యవహరణ.

### ఋణములను రుజువు చేయు పద్ధతి.

భవిష్యత్తులో చెల్లింపదగిన ఋణములు.

45. ఋణస్థుడు దివాలాదారుగా న్యాయ నిర్ణయము చేయబడినప్పుడు చెల్లింప బడవలసినది కాని ఋణమును ఋణదాత అది ఆ సమయమున చెల్లింపవలసినదై యుండిన ఎట్లో అట్లే రుజువు చేయవచ్చును మరియు ఇతర ఋణదాతలతోపాటు సమానముగా భాగధేయమును,—దానిలో నుండి ఆ భాగధేయము ప్రఖ్యానించబడినప్పటి నుండి ఆ ఋణము తీసుకొనబడిన నిబంధనల ప్రకారము ఆ ఋణము చెల్లింప వలసినదగు సమయము వరకు సాలీనా ఆరు శాతము రేటు చొప్పున లెక్కకట్టబడిన వడ్డీ రిబేటు మాత్రము పోగా మిగిలినది,—పొందవచ్చును.

పరస్పర లావాదేవీలు మరియు ముజరా.

46. ఒక దివాలాదారుకు మరియు ఈ చట్టము క్రింద ఋణమును రుజువు చేయు లేక రుజువు చేయుటకు క్లెయిము చేయు ఋణదాతకు మధ్య పరస్పర లావాదేవీలు జరిగియుండిన యెడల, అట్టి పరస్పర లావాదేవీల విషయములలో ఒకరి నుండి మరియొకరికి ఏమి రావలెనో దాని లెక్క చేయబడవలెను. మరియు ఒకరి నుండి రావలసిన పైకమును మరియొకరి నుండి రావలసిన ఏదేని పైకమునకు ముజరా చేయవలెను, మరియు ఆ లెక్కలో తేలిన శేషము—అంతకంటె ఎక్కువకాదు — ఆ ఇరుపక్షకారులలో ఒకరిచే క్లెయిము చేయబడవలెను, లేక ఒకరికి చెల్లింపబడవలెను.

47. (1) ప్రతిభూతి పొందిన ఎవరేని ఋణదాత తన ప్రతిభూతిని రాబట్టు కొనినయెడల, రాబట్టుకొనిన నికర మొత్తముపోగా తనకు రావలసిన బాకీని రుజువు చేయవచ్చును. ప్రతిభూతి పొందిన ఋణదాతలు.

(2) ప్రతిభూతి పొందిన ఋణదాత, ఋణదాతల సాధారణ మేలు కొరకు తన ప్రతిభూతిని వదలుకొనినచో అతడు తన మొత్తము ఋణమును రుజువు చేయవచ్చును.

(3) ప్రతిభూతి పొందిన ఋణదాత తన ప్రతిభూతిని రాబట్టుకొననియెడల లేదా వదలుకొనినయెడల తన ఋణమును అనుసూచిలో చేర్పించుకొనుటకు హక్కుదారగుటకు పూర్వము తన రుజువులో తన ప్రతిభూతిని గురించిన వివరములను తాను నిర్ధారణ చేసినట్లు దాని విలువను తెలుపవలెను మరియు అట్లు నిర్ధారణ చేయబడిన విలువ పోగా అతనికి రావలసిన బాకీ విషయములో మాత్రమే భాగదేయమును పొందుటకు అతనికి హక్కు ఉండును.

(4) ఏదేని ప్రతిభూతి అట్లు మదింపు చేయబడినయెడల, దానిని రాబట్టు కొనుటకు పూర్వము ఎప్పుడైనను, నిర్ధారిత విలువ ఋణదాతకు చెల్లించబడిన మీదట న్యాయస్థానము దానిని విమోచనము చేయవచ్చును.

(5) ఎవరేని ఋణదాత తన ప్రతిభూతిని మదింపు చేసిన పిమ్మట దానిని ఆ తదుపరి రాబట్టుకొనినయెడల, ఆ ఋణదాతచే అంతకు పూర్వము చేయబడిన ఏదేని మదింపు మొత్తమునకు బదులుగా అట్లు రాబట్టుకొనిన నికర మొత్తమును ఉంచ వలెను; మరియు దానిని అన్ని విషయములలోను ఋణదాతచే సవరించబడిన మదింపుగా ఎంచవలెను.

(6) ఎవరేని ప్రతిభూతి పొందిన ఋణదాత ఈ పరిచ్ఛేదపు నిబంధనలను పాటించనిచో, ఏదేని భాగదేయములో వాటాలన్నిటి నుండి అతనిని మినహాయించవలెను.

48. (1) వడ్డీ కొరకు ఏర్పాటు గాని, కరారు గాని చేసుకొనబడనట్టిదియు ఋణస్థుడు దివాలాదారుగా న్యాయ నిర్ణయము చేయబడినపుడు చెల్లించు గడువు దాటినట్టిదియు, ఈ చట్టము క్రింద రుజువు చేయదగినదియు అయినట్టి ఏదేని ఋణము లేక నిశ్చితమైన పైకముపై— వడ్డీ.

(ఏ) ఆ ఋణము, లేక పైకము ఒక వ్రాతమూలకమైన పత్రము ననుసరించి ఒకానొక సమయమున చెల్లింపదగినదైనచో, అట్టి ఋణము, లేక పైకము చెల్లింప దగినదైపోయినప్పటి నుండి అట్టి న్యాయ నిర్ణయము చేసిన తేదీ వరకు,

(బీ) ఆ ఋణము, లేక పైకము వేరు విధముగా చెల్లింపదగినదైనచో, అడిగిన తేదీ నుండి చెల్లింపబడు సమయము వరకు వడ్డీ క్లెయిము చేయబడునని ఋణస్థునికి నోటీసు ఇచ్చుచు వ్రాతమూలకముగ అడుగబడినప్పటి నుండి, అట్టి న్యాయ నిర్ణయము చేసిన తేదీ వరకు

ఋణదాత సాలీనా ఆరు శాతమునకు మించని వడ్డీకొరకు రుజువు చేయవచ్చును.

(2) ఈ చట్టము క్రింద రుజువు చేయబడిన ఏదేని ఋణములో వడ్డీ గాని, ఆ వడ్డీకి బదులు ఏదేని ధనసంబంధమైన ప్రతిఫలము గాని చేరియున్నయెడల, భాగదేయము నిమిత్తము ఆ వడ్డీ లేక ప్రతిఫలము, రుజువు చేయబడిన ఋణము లన్నియు పూర్తిగా చెల్లింపబడిన తరువాత ఋణస్థునికి హక్కు ఉండు ఏదేని అధిక వడ్డీరేటును ఋణస్థుని సంపద నుండి పొందుటకు ఋణదాతకుగల హక్కుకు భంగము కలుగకుండ, సాలీనా ఆరు శాతమునకు మించని రేటు చొప్పున లెక్కకట్టబడవలెను.

రుజువుచేయు పద్ధతి.

49. (1) ఏదేని ఋణమును సత్యాపన చేయుచు ఒక అఫిడవిట్టును న్యాయస్థానమునకు అందజేసి గాని, రిజిస్ట్రీకృత జాబుతో తపాలాలో పంపుట ద్వారా గాని, ఆ ఋణమును ఈ చట్టము క్రింద రుజువు చేయవచ్చును.

(2) ఆ అఫిడవిటులో, ఋణపు వివరములను చూపు లెక్క వివరణ ఉండవలెను లేక నిర్దేశించవలెను మరియు దానిని బలపరుచు వోచర్లు (ఏవైనా ఉన్నచో) వాటిని నిర్దిష్టపరచవలెను. న్యాయస్థానము ఆ వోచర్లను దాఖలుచేయుమని ఎప్పుడైనను కోరవచ్చును.

అనుసూచిలోని నమోదులను తొలగించుట లేక తగ్గించుట.

50. (1) ఏదేని ఋణము అనుసూచిలో అనుచితముగా చేర్చబడినదని రిసీవరు తలచిన యెడల, రిసీవరు దరఖాస్తు చేసిన మీదట న్యాయస్థానము, ఋణదాతకు నోటీసునిచ్చి, తాను అవశ్యకమని తలచునట్టి పరిశీలన (ఏదైనా ఉన్నచో) దానిని జరిపి అట్టి నమోదును తొలగించవచ్చును లేక ఆ ఋణపు మొత్తమును తగ్గించవచ్చును.

(2) రిసీవరు ఎవరును నియమింపబడని యెడల లేక రిసీవరు ఆ విషయములో జోక్యము చేసుకొనుటకు నిరాకరించినయెడల ఋణదాత దరఖాస్తు చేసిన మీదట లేక రాజీ, లేక పథకము విషయములో ఋణస్థుడు దరఖాస్తు చేసిన మీదట కూడ న్యాయస్థానము, అటు వంటి పరిశీలన జరిపి ఏదేని నమోదును తొలగించవచ్చును లేక ఋణపు మొత్తమును తగ్గించవచ్చును.

## <u>పూర్వ వ్యవహారములపై దివాలా ప్రభావము.</u>

అమలుచేయించు ఋణదాత హక్కులపై నిర్బంధన.

51. (1) ఋణస్థుని ఆస్తిపై డిక్రీ జారీ చేయబడియున్నయెడల, అర్జీ స్వీకరించబడిన తేదీకి పూర్వము (డిక్రీని) అమలు చేయుటలో విక్రయము ద్వారా గాని ఇతర విధముగా గాని రాబట్టబడిన సంపత్తి విషయములో తప్ప, రిసీవరుకు విరుద్ధముగా అమలుచేయుట వలని మేలు పొందుటకు ఏ వ్యక్తికిని హక్కు ఉండదు.

(2) ఈ పరిచ్ఛేదములో నున్నదేదియు డిక్రీ అమలు చేయబడినట్టి ఆస్తి విషయములో ప్రతిభూతి పొందిన ఋణదాతకు గల హక్కులకు భంగము కలిగించదు.

(3) (డిక్రీ) అమలుచేయు విక్రయములో ఋణస్థుని ఆస్తిని సద్భావముతో కొనుగోలుచేసిన వ్యక్తికి, అన్ని సందర్భములలోను రిసీవరుకు విరుద్ధముగా ఆ ఆస్తి పట్ల సక్రమమైన హక్కుమూలము లభించును.

డిక్రీని అమలు చేయుటలో తీసికొనబడిన ఆస్తి విషయములో అమలుచేయు న్యాయస్థానపు కర్తవ్యములు.

52. (డిక్రీ)అమలులో విక్రయించదగియుండి, ఋణస్థునికి చెందిన ఏదేని ఆస్తిపై డిక్రీ అమలు జారీ చేయబడి అది విక్రయించబడుటకు పూర్వము ఋణస్థునిచే లేక అతనిపై పెట్టబడిన దివాలా అర్జీ స్వీకరించబడినదని డిక్రీని అమలుపరచుచున్న న్యాయస్థానమునకు నోటీసు ఈయబడినయెడల, దరఖాస్తు చేయబడిన మీదట, న్యాయస్థానము స్వాధీనములోనున్నచో ఆ ఆస్తిని రిసీవరుకు అందజేయవలెనని న్యాయస్థానము ఆదేశించవచ్చును; కాని డిక్రీ చేయబడిన దావాయొక్కయు, అమలు యొక్కయు ఖర్చులు, అట్లు అందజేయబడిన ఆస్తిపై మొట్ట మొదటి ప్రభారమై యుండును. ఆ ప్రభారమును తీర్చు నిమిత్తము రిసీవరు ఆ ఆస్తిని లేక దానిలో సరిపోవునంత భాగమును విక్రయించవచ్చును.

స్వచ్ఛంద అంతరణ ప్రభావ శూన్యమగుట.

53. వివాహమునకు పూర్వము లేక వివాహము కొరకు చేయబడిన లేక కొనుగోలుదారు పేరగాని అభిభారదారు పేరగాని సద్భావముతోను విలువైన ప్రతిఫలము కొరకును చేయబడిన అంతరణ కానట్టి ఏదైనా ఆస్తి అంతరణ, ఆ అంతరణ చేయబడిన తేదీకి పిమ్మట రెండు సంవత్సరముల లోపల సమర్పించబడిన అర్జీపై అంతరణకర్త దివాలాదారుగా న్యాయ నిర్ణయము చేయబడినచో, రిసీవరుకు విరుద్ధముగా ప్రభావ శూన్యకరణీయమగును, మరియు అది న్యాయస్థానముచే రద్దు చేయబడవచ్చును.

54. (1) తన ఋణములు చెల్లింపబడవలసినవైనపుడు, తన స్వంత డబ్బు నుండి వాటిని చెల్లించజాలని ఎవరేని వ్యక్తి, ఎవరేని ఋణదాతకు ఇతర ఋణదాతల కంటె అగ్రగణ్యతనిచ్చు ఉద్దేశముతో ఆ ఋణదాత పేర చేసిన ప్రతియొక ఆస్తి అంతరణ, ప్రతి యొక చెల్లింపు, ఉపగతమైన ప్రతియొక బాధ్యత, మరియు అతనిచే లేక అతనిపై తీసికొనబడిన ప్రతియొక న్యాయిక చర్య, దాని తేదీకి పిమ్మట మూడు మాసముల లోపల సమర్పించబడిన అర్జీపై అట్టి వ్యక్తి దివాలాదారుగా న్యాయ నిర్ణయము చేయబడినచో, రిసీవరుకు విరుద్ధముగా కపటపూర్వకమైనదిగాను, ప్రభావ శూన్యమైనదిగాను భావింపబడవలెను మరియు న్యాయస్థానముచే రద్దుచేయబడవలెను. కొన్ని సందర్భములలో అగ్రగణ్యత ప్రభావశూన్య మగుట.

(2) ఈ పరిచ్ఛేదము, దివాలాదారు యొక్క ఋణదాత ద్వారా లేక అతని క్రింద సద్భావముతోను విలువైన ప్రతిఫలము కొరకును హక్కుమూలమును పొందిన ఎవరేని వ్యక్తికి గల హక్కులకు భంగము కలిగించదు.

54-ఏ. 53వ పరిచ్ఛేదము క్రింద ఏదేని అంతరణను లేక 54వ పరిచ్ఛేదము క్రింద ఏదేని అంతరణ, చెల్లింపు, బాధ్యత లేక న్యాయిక చర్యను రద్దు చేయుటకు అర్జీని, రిసీవరుగాని న్యాయస్థానపు అనుజ్ఞతో, ఋణమును రుజువుచేసినట్టియు, రిసీవరును కోరినప్పటికిని అతడు అట్టి అర్జీ పెట్టుటకు నిరాకరించినాడని న్యాయ స్థానమును తృప్తిపరచినట్టియు ఋణదాతగాని పెట్టవలెను. రద్దుకొరకు ఎవరు అర్జీలు పెట్టుకొన వచ్చును.

55. (ఈ చట్టములోని పై నిబంధనలకు లోబడి,) (డిక్రీ)అమలుపై దివాలా ప్రభావమునకు సంబంధించియు కొన్ని అంతరణలు మరియు అగ్రగణ్యతలు ప్రభావ శూన్యమగుటకు సంబంధించియు ఈ చట్టములోనున్నదేదియు ఏదేని దివాలా విషయములో,– సద్భావ పూర్వకమైన వ్యవహారములకు రక్షణ.

(ఏ) దివాలాదారు తన ఋణదాతలలో ఎవరికైనను చేసిన ఏదేని చెల్లింపును;

(బీ) దివాలాదారుకు ఏదేని చెల్లింపు చేయుట లేక అందజేయుటను;

(సీ) విలువైన ప్రతిఫలము కొరకు దివాలాదారు చేసిన ఏదేని అంతరణను; లేక

(డీ) విలువైన ప్రతిఫలము కొరకు దివాలాదారుచే గాని దివాలాదారుతో గాని చేసికొనబడిన ఏదేని కాంట్రాక్టును లేక లావాదేవీని,– శాసనమాన్యత లేనిదిగా చేయదు:

అయితే, అట్టి ఏదేని వ్యవహారము న్యాయ నిర్ణయ ఉత్తరువు తేదీకి పూర్వము జరిగియుండవలెను, ఎవరితో అట్టి వ్యవహారము జరిగెనో అట్టి వ్యక్తికి, ఋణస్థునిచే గాని అతనిపై గాని దివాలా అర్జీ సమర్పించబడిన విషయము అప్పుడు తెలిసియుండకూడదు.

## ఆస్తిని రాబట్టుట.

56. (1) న్యాయ నిర్ణయ ఉత్తరువు చేసినపుడు లేక ఆ తరువాత ఎప్పుడైనను న్యాయస్థానము, దివాలాదారు ఆస్తి కొరకు ఒక రిసీవరును నియమించవచ్చును, అట్టి ఆస్తి అందు మీదట ఆ రిసీవరులో నిహితమగును. రిసీవరు నియామకము.

(2) విహితపరచబడునట్టి షరతులకు లోబడి, న్యాయస్థానము–

(ఏ) ఆ ఆస్తి బాబతున రిసీవరుకు ఏది అందినను దానికి తగురీతిగా లెక్కచెప్పుట కొరకు, తాను సబబని తలచునట్టి ప్రతిభూతి నీయవలసినదిగా రిసీవరును కోరవచ్చును.

(బీ) దివాలాదారు సంపత్తి నుండి రిసీవరు సేవల కొరకు ప్రతిమూల్యముగా చెల్లించవలసిన మొత్తమును సాధారణ లేక ప్రత్యేక ఉత్తరువు ద్వారా నియతము చేయవచ్చును.

(3) న్యాయస్థానము రిసీవరును నియమించునెడల, పైన చెప్పినట్టి ఏదేని ఆస్తి ఎవరి స్వాధీనములో లేక అభిరక్షలో ఉన్నదో ఆ వ్యక్తిని, అట్టి స్వాధీనము లేక అభిరక్ష కలిగియుండకుండ తొలగించవచ్చును:

అయితే, ఎవరిని అట్లు తొలగించుటకు దివాలాదారుకు ప్రస్తుతము హక్కు లేదో అట్టి ఏ వ్యక్తినైనను ఆ ఆస్తి యొక్క స్వాధీనము లేక అభిరక్ష కలిగియుండకుండ తొలగించుటకు ఈ పరిచ్ఛేదములో నున్నదేదియు న్యాయస్థానమునకు ప్రాధికారమిచ్చునదిగా భావింపబడరాదు.

(4) ఈ పరిచ్ఛేదము క్రింద నియమింపబడిన రిసీవరు–

(ఏ) న్యాయస్థానము ఆదేశించునట్టి కాలావధులలోను అట్టి ప్రరూపములోను లెక్కలను సమర్పించనియెడల, లేక

(బీ) దానిపై అతని నుండి రావలసిన బాకీని న్యాయస్థానము ఆదేశించినట్లుగా చెల్లించనియెడల, లేక

(సీ) అతని బుద్ధిపూర్వకమైన వ్యతిక్రమము లేక పూర్తి నిర్లక్ష్యము వలన ఆ ఆస్తికి నష్టము కలిగినయెడల–న్యాయస్థానము, అతని ఆస్తిని జప్తు చేసి విక్రయించవలసినదిగా ఆదేశించవచ్చును, మరియు ఆ రాబడిని, అతని నుండి రావలసి ఉన్నట్లు కనుగొనిన ఏదేని బాకీని తీర్చుటకు లేక అతనిచే కలుగజేయబడిన ఏదేని నష్టమును పూరించుటకు వినియోగించవచ్చును.

(5) ఈ పరిచ్ఛేదములోని నిబంధనలు వీలైనంతమేరకు 20వ పరిచ్ఛేదము క్రింద నియమింపబడిన మధ్యకాలీన రిసీవర్లకు వర్తించును.

ఆధికారిక రిసీవర్లను నియమించు అధికారము.

57. (1) రాజ్యప్రభుత్వము, తాను సబబని తలచునట్టి వ్యక్తులను ఈ చట్టము క్రింద, తాను విహితపరచునట్టి స్థానిక హద్దులలో ("ఆధికారిక రిసీవర్లు" అనబడు) రిసీవర్లుగా నియమించవచ్చును.

(2) ఈ చట్టము క్రింద అధికారిత కలిగిన ఏదేని న్యాయస్థానపు అధికారిత యొక్క స్థానిక హద్దులలో అట్లు ఎవరేని ఆధికారిక రిసీవరు నియమింపబడినయెడల, ప్రత్యేకమైన కారణములనుబట్టి న్యాయస్థానము వేరు విధముగా ఆదేశించిననే తప్ప, అతడు, ఎవరేని రిసీవరును లేక మధ్యకాలీన రిసీవరును నియమించుచు అట్టి న్యాయస్థానముచే జారీచేయబడిన ప్రతి ఉత్తరువు నిమిత్తము రిసీవరు అయియుండును.

(3) ఎవరేని ఆధికారిక రిసీవరు యొక్క సేవల విషయములో 56వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) యొక్క ఖండము (బీ) క్రింద చెల్లింపదగిన ఏదేని పైకమును రాజ్యప్రభుత్వము ఆదేశించునట్టి నిధికి జమకట్టవలెను.

(4) ప్రతి ఆధికారిక రిసీవరు, ఈ విషయములో రాజ్యప్రభుత్వము నియతము చేయునట్టి ప్రతిమూల్యమును సదరు నిధి నుండి గాని ఇతర విధముగా గాని పొందవలెను; అట్లు నియతము చేయబడిన దానికి మించి ఎటువంటి ప్రతిమూల్యమును గాని ఆధికారిక రిసీవరు అట్టి రిసీవరుగా పొందరాదు.

రిసీవరు ఎవరును

58. రిసీవరు ఎవరును నియమింపబడనియెడల, న్యాయస్థానము ఈ చట్టము

రిసీవరు కర్తవ్యములు, అధికారములు.

59. ఈ చట్టపు నిబంధనలకు లోబడి రిసీవరు, వీలైనంత శీఘ్రముగా, ఋణస్థుని ఆస్తిని రాబట్టవలెను మరియు భాగదేయములను వాటికి హక్కు కలిగియున్న ఋణదాతలకు పంపిణీచేయవలెను మరియు అందు నిమిత్తమై-

(ఏ) దివాలాదారుని యావదాస్తిని లేక అందలి ఏదేని భాగమును విక్రయించవచ్చును;

(బీ) తాను స్వీకరించిన ఏదేని డబ్బుకై రసీదులు ఇవ్వవచ్చును;

మరియు న్యాయస్థానపు అనుజ్ఞతో ఈ క్రింది వాటినన్నింటిని గాని వాటిలో దేనినైనను గాని చేయవచ్చును; అవేవనగా:-

(సీ) దివాలాదారుని వర్తకమును లాభదాయకముగా పరిసమాపనము చేయుటకు ఆవశ్యకమైనంత వరకు ఆ వర్తకమును సాగించవచ్చును;

(డీ) దివాలాదారుని ఆస్తికి సంబంధించిన ఏదేని దావాను లేక ఇతర శాసనబద్ధ చర్యను ప్రారంభించవచ్చును, ప్రతివాదన చేయవచ్చును లేక కొనసాగించవచ్చును;

(ఈ) న్యాయస్థానముచే మంజూరు చేయబడునట్టి ఏవేని చర్యలను తీసుకొనుటకు గాని ఏదేని వర్తకమును చేయుటకు గాని ప్లీడరును లేక ఇతర ఏజెంటును నియమించవచ్చును;

(యఫ్) దివాలాదారుని ఏదేని ఆస్తిని విక్రయించినందులకు ప్రతిఫలముగా భవిష్యత్తులో చెల్లించదగు పైకమును, ప్రతిభూతిని గూర్చియు ఇతర విధముగాను న్యాయస్థానము సబబని తలచునట్టి ఉపబంధనలకు లోబడి, స్వీకరించవచ్చును;

(జీ) దివాలాదారుని ఋణములను చెల్లించుటకు, డబ్బు సేకరించు నిమిత్తము అతని ఆస్తిలో ఏదేని భాగమును తాకట్టు లేక గిర్వీ పెట్టవచ్చును;

(హెచ్) ఏదేని వివాదమును మధ్యవర్తిత్వమునకై నిర్దేశించవచ్చును; ఋణములు, క్లెయిములు, మరియు దాయిత్వములన్నిటిని గూర్చి కరారు చేసుకొనబడునట్టి నిబంధనలపై రాజీ చేసుకొనవచ్చును;

(ఐ) దాని ప్రత్యేకమైన స్వభావమును లేక ఇతర ప్రత్యేకమైన పరిస్థితులను బట్టి వెంటనే గాని లాభసాటిగా గాని విక్రయించుటకు వీలులేని ఏదేని ఆస్తిని, దాని అంచనా వేయబడిన విలువ ననుసరించి, అది అప్పుడున్నట్టి రూపములో ఋణదాతల మధ్య విభజించవచ్చును.

దివాలాదారుని ఆస్తికి సంబంధించిన సమాచారమును కోరుటకు అధికారము.

59-ఏ. (1) రాజ్యప్రభుత్వ ఉత్తరువు ద్వారా ప్రత్యేకముగా ఈ విషయములో అధికారమీయబడినచో న్యాయస్థానము గాని అటువంటి ఉత్తరువు ద్వారా అట్లు అధికారమీయబడిన ఎవరేని న్యాయస్థానపు అధికారిగాని, రిసీవరు లేక తన ఋణమును రుజువు చేసిన ఎవరేని ఋణదాత దరఖాస్తుచేసిన మీదట, న్యాయ నిర్ణయ ఉత్తరువు చేయబడిన పిమ్మట ఎప్పుడైనను దివాలాదారుకు చెందిన ఏదేని ఆస్తిని స్వాధీనములో కలిగియున్నట్లు తెలిసిన లేక సందేహించబడిన లేక దివాలాదారుకు ఋణపడియున్నట్లు అనుమానించబడిన ఎవరేని వ్యక్తిని, లేక దివాలాదారుకు, లేక అతని లావాదేవీలకు లేక ఆస్తికి సంబంధించిన సమాచారము నీయగలడని ఆ న్యాయస్థానము లేక సందర్భాను సారముగ అట్టి అధికారి భావించిన ఎవరేని వ్యక్తిని తన సమక్షమునకు రావలసినదని విహితరీతిలో సమను చేయవచ్చును; మరియు దివాలాదారుకు లేక అతని లావాదేవీలకు లేక ఆస్తికి సంబంధించిన, అతని అధిరక్షలో లేక అధికారాధీనములోనున్న ఏదేని దస్తావేజును దాఖలుచేయవలసినదిగా అట్టి వ్యక్తిని, ఆ న్యాయస్థానము లేక అట్టి అధికారి కోరవచ్చును.

(2) అట్లు సమను చేయబడిన వ్యక్తి యుక్తమైన హేతుకము చెల్లింపజూపిన పిమ్మట, న్యాయస్థానమునకు లేక అట్టి అధికారికి తెలియజేయబడిన లేక వారిచే అనుమతించబడిన శాసనసమ్మతమైన అడ్డంకి ఏదియు లేకున్నను, నియత సమయమున ఆ న్యాయస్థానము సమక్షమునకు లేక అట్టి అధికారి సమక్షమునకు వచ్చుటకు, లేక అట్టి ఏదేని దస్తావేజును దాఖలు చేయుటకు నిరాకరించుచో, ఆ న్యాయస్థానము లేక అట్టి అధికారి వారంటు ద్వారా అతనిని పట్టుకొనునట్లును పరీక్షించబడుటకై అతనిని తీసుకొని వచ్చునట్లును చేయవచ్చును.

(3) ఆ న్యాయస్థానము లేక అట్టి అధికారి అట్లు తన సమక్షమునకు తీసుకొని వచ్చిన ఎవరేని వ్యక్తిని, దివాలాదారును గురించి, అతని లావాదేవీలను గురించి లేక అతని ఆస్తిని గురించి పరీక్షించవచ్చును; అట్టి వ్యక్తికి న్యాయవాది ప్రాతినిధ్యము వహించవచ్చును.

స్థిరాస్తి విషయములో ప్రత్యేక నిబంధనలు. 1908 లోని 5వ చట్టము.

60. (1) సివిలు ప్రక్రియా స్మృతి 1908 యొక్క 68వ పరిచ్ఛేదము క్రింద ప్రఖ్యానము చేయబడి అమలులోనున్న ఏదేని స్థానిక ప్రాంతములో ప్రభుత్వమునకు శిస్తు చెల్లించుచున్న లేక వ్యవసాయ ప్రయోజనములకై కలిగియున్న లేక కౌలుకు ఈయబడిన స్థిరాస్తిని రిసీవరు విక్రయించరాదు; కాని, దివాలాదారుని ఇతర ఆస్తి రాబట్టబడిన పిమ్మట, న్యాయస్థానము–

(ఏ) ఇదివరకే అందిన డబ్బుపోగా, ఈ చట్టము క్రింద రుజువు చేయబడిన ఋణములను తీర్చుటకు కావలసిన మొత్తమును;

(బీ) విక్రయించబడకుండ ఉన్నట్టి, దివాలాదారు స్థిరాస్తిని; మరియు

(సీ) దానిపై ఉన్న అధికారములు (ఏవైన ఉన్నచో) వాటిని;

నిశ్చయించవలెను, మరియు పైన తెల్పిన వివరములుగల ఒక వివరణను కలెక్టరుకు పంపవలెను, అందుమీదట కలెక్టరు అట్లు కావలసిన మొత్తమును, సదరు స్మృతికి గల మూడవ అనుసూచిలో 2 నుంచి 10 వరకు గల పేరాల ద్వారా ఒసగబడి నట్టి అధికారములలో తాను సబబని తలచునట్టి వాటిని వినియోగించుచును, వర్తించదగి యున్నంత మేరకు, ఆ పేరాల యొక్క నిబంధనలకు లోబడియు సేకరించుటకు చర్య తీసుకొనవలెను, అట్టి అధికారములను వినియోగించుట వలన అతని చేతికందు అన్ని హేకములను న్యాయస్థానము వశము నందుంచవలెను.

(2) స్థిరాస్తిపై ఇచ్చిన డిక్రీల లేక ఉత్తరువుల అమలును నిషేధించుచు లేక పరిమిత మొనర్చుచు తత్సమయమున అమలులోనున్న ఏదేని అధిశాసనము యొక్క ఏ నిబంధనలకు గాని ఈ చట్టములో నున్నదేదియు భంగము కలిగించునదిగా భావించబడ రాదు, మరియు ఏవేని అట్టి నిబంధనలు, ఈ చట్టము క్రింద చేయబడిన ఒక న్యాయ నిర్ణయ ఉత్తరువును అమలు చేయించుటకు, అది అట్టి డిక్రీ లేక ఉత్తరువు అయియుండిన ఎట్లో అట్లే వర్తించునని భావించవలెను.

## <u>ఆస్తి పంపిణీ.</u>

ఋణముల పూర్వికత.

61. (1) దివాలాదారుని ఆస్తి పంపిణీ చేయుటలో–

(ఏ) ప్రభుత్వమునకు లేక ఏదేని స్థానిక ప్రాధికార సంస్థకు చెల్లించ వలసిన ఋణములన్నింటిని; మరియు

(బీ) అర్జీని సమర్పించు తేదీకి పూర్వము నాలుగు మాసములలో దివాలా దారుకు చేయబడిన సేవల బాబతున మొత్తము మీద ఇరవై రూపాయలకు మించకుండ

ఎవరేని గుమాస్తాకు, సేవకునికి లేక శ్రామికునికి చెల్లించవలసిన జీతము లేక వేతనములన్నింటిని

ఇతర ఋణములన్నింటి కంటె పూర్వికతతో చెల్లించవలెను.

(2) ఉపపరిచ్ఛేదము (1)లో నిర్దిష్టపరచబడిన ఋణములన్నింటిని తీర్చుటకు దివాలాదారు ఆస్తి సరిపోవునంతదిగా లేకున్ననేతప్ప, వారి మధ్య అవి సమాన ప్రాధాన్యత కలిగియుండును; వాటిని పూర్తిగా చెల్లించవలెను; దివాలాదారు ఆస్తి వాటిని తీర్చుటకు సరిపోవునంతదిగా లేని సందర్భములో అవి వారి మధ్య సమాన అనుపాతములలో తగ్గిపోవును.

(3) వ్యవహారణ వ్యయములకుగాని అన్యథా గాని ఆవశ్యకమగునట్టి పైకమును అట్టిపెట్టుకొనుటకు లోబడి, ఉపపరిచ్ఛేదము (1)లో నిర్దిష్టపరచబడినట్టి ఋణములను, దివాలాదారు ఆస్తి వాటిని తీర్చుటకు సరిపోవునంతదిగా ఉన్నంతమేరకు, వెంటనే తీర్చవలెను.

(4) భాగస్వాముల విషయములో భాగస్వామి ఆస్తిని మొట్ట మొదట భాగస్వామ్య ఋణములను చెల్లించుటకు వినియోగించవలెను; అట్టి భాగస్వామి యొక్క విడి ఆస్తిని, మొట్ట మొదట అతని విడి ఋణములను చెల్లించుటకు వినియోగించవలెను. భాగస్వాముల యొక్క విడి ఆస్తి మిగులుగా ఉన్నయెడల, దానిని భాగస్వామ్య ఆస్తిలోని భాగముగా వ్యవహరించవలెను. మరియు భాగస్వామ్య ఆస్తి మిగులుగా ఉన్నయెడల దానిని, భాగస్వామ్య ఆస్తిలో ప్రతి భాగస్వామికిగల హక్కులు మరియు హితముల అనుపాతములో వారివారి విడి ఆస్తిగా వ్యవహరించవలెను.

(5) ఈ చట్టపు నిబంధనలకు లోబడి, అనుసూచిలో చేర్చబడినట్టి ఋణము లన్నియు వాటి మొత్తముల ప్రకారము ఆనుపాతికముగాను ఎట్టి అగ్రగణ్యతతో నిమిత్తము లేకుండను చెల్లింపబడవలెను;

(6) పైన తెల్పిన ఋణములు చెల్లించబడిన పిమ్మట ఏదేని మిగిలియున్న యెడల, ఋణస్థుడు దివాలాదారుగా న్యాయ నిర్ణయము చేయబడిన తేదీనుండి, అనుసూచిలో చేర్చబడిన ఋణములన్నిటిపై సాలీనా ఆరుశాతము రేటు చొప్పున వడ్డీ చెల్లించుటకు దానిని వినియోగించవలెను.

62. (1) భాగదేయముల లెక్కింపులో రిసీవరు– భాగదేయముల లెక్కింపు.

(ఏ) ఈ చట్టము క్రింద రుజువు చేయదగినవైయుండి, దివాలాదారు కథనములనుబట్టి గాని, అన్యథా గాని మామూలు సంసూచనానుక్రమములో తమ రుజువులను సమర్పించుటకు వారికి తగినంత సమయము లేనంత దూరములో నివసించు వ్యక్తులకు చెల్లించవలసినవిగా అగుపించునట్టి ఋణములను;

(బీ) ఈ చట్టము క్రింద రుజువు చేయదగియుండి, క్లెయిముల విషయము ఇంకను నిర్ధారణ చేయబడని ఋణములను;

(సీ) వివాదాస్పదమైన రుజువులను లేక క్లెయిములను; మరియు

(డీ) సంపద వ్యవహారణ కొరకు లేక అన్యథా ఆవశ్యకమగు వ్యయములను, చెల్లించుటకు పర్యాప్తమైన సంపత్తిని తనవద్ద అట్టిపెట్టుకొనవలెను.

(2) ఉపపరిచ్ఛేదము (1) యొక్క నిబంధనలకు లోబడి, చేతిలోనున్న మొత్తము డబ్బును భాగదేయములుగా పంపిణీ చేయవలెను.

**భాగదేయము ప్రఖ్యానించబడుటకు పూర్వము ఋణమును రుజువు చేయని ఋణదాత యొక్క హక్కు.**

63. ఏదేని భాగదేయము లేక భాగదేయములు ప్రఖ్యానించబడుటకు పూర్వముతన ఋణమును రుజువు చేయని ఎవరేని ఋణదాత, తాను పొందకుండిన ఏదేని భాగదేయమును లేక భాగదేయములను, తత్సమయమున రిసీవరు వద్దనున్న ఏదేని డబ్బు నుండి, ఏదేని భవిష్యత్ భాగదేయము లేక భాగదేయముల చెల్లింపుకొరకు ఆడబ్బు వినియోగించబడుటకు పూర్వము, చెల్లింపబడుటకు హక్కు కలిగియుండును. కాని అతని ఋణము రుజువు చేయబడుటకు పూర్వము ప్రఖ్యానించబడిన ఏదేని భాగదేయము పంపిణీని, అతడు అందు పాల్గొనలేదను కారణముపై, భంగము చేయుటకు అతనికి హక్కు ఉండదు.

**అంతిమ భాగదేయము.**

64. రిసీవరు, దివాలాదారుని యావదాస్తిని, లేదా అందులో రిసీవరు పదవిని అనవసరముగా పొడిగించకుండ రాబట్టవచ్చునని న్యాయస్థానము అభిప్రాయపడునంత రాబట్టినప్పుడు అతడు అంతిమ భాగదేయమును ప్రఖ్యానించవలెను. కాని అట్లు చేయుటకు పూర్వము, ఋణదాతలుగా ఎవరి క్లెయిములు అధిసూచింపబడి రుజువు చేయబడలేదో ఆ వ్యక్తులకు, నోటీసులో పరిమితముచేసిన గడువు లోపల వారి క్లెయిములను రుజువు చేసినచో వారి క్లెయిములను లెక్కలోనికి తీసుకొనకుండా అంతిమభాగదేయము చేయుటకు చర్య తీసుకొనెదనని, విహితరీతిలో ఒక నోటీసును ఈయవలెను. అట్లు పరిమితము చేయబడిన సమయము ముగిసిన పిమ్మట లేదా ఎవరేని అట్టి క్లెయిముదారు దరఖాస్తు చేసినమీదట న్యాయస్థానము, అతని క్లెయిమును రుజువు చేసికొనుటకు అతనికి మరికొంత గడువును మంజూరు చేసినచో, అట్టి అదనపు గడువు ముగిసిన పిమ్మట, ఎవరేని ఇతర వ్యక్తుల క్లెయిములతో నిమిత్తము లేకుండ, అనుసూచిలో చేర్చబడిన ఋణదాతల మధ్య దివాలాదారుని ఆస్తి విభజించబడవలెను.

**భాగదేయమునకై ఎట్టి దావా ఉండదు.**

65. భాగదేయము కొరకు రిసీవరుపై ఎట్టి దావా ఉండదు. కాని, రిసీవరు ఏదేని భాగదేయమును చెల్లించుటకు నిరాకరించినచో, అనుసూచిలో చేర్చబడిన ఎవరేని ఋణదాత దరఖాస్తు చేసిన మీదట న్యాయస్థానము, దానిని చెల్లించుమని మరియు దానిని నిలిపి ఉంచిన కాలమునకైన వడ్డీని మరియు దరఖాస్తుకైన ఖర్చులను అతని సొంత డబ్బు నుండి చెల్లించుమని కూడ అతనికి ఉత్తరువు చేయవచ్చును.

**దివాలాదారుచే నిర్వహణ మరియు అతనికి బత్తెము.**

66. (1) దివాలాదారుని ఆస్తి యొక్క లేక అందలి ఏదేని భాగము యొక్క నిర్వహణను అధీక్షించుటకును లేక ఋణదాతల మేలుకొరకు దివాలాదారు వ్యాపారము (ఏదైన ఉన్నచో) దానిని సాగించుటకును మరియు ఏ ఇతర విషయమునకైనను న్యాయస్థానము ఆదేశించునట్టి రీతిలో మరియు అట్టి నిబంధనలపై ఆ ఆస్తి వ్యవహారణలో తోడ్పడుటకును న్యాయస్థానము దివాలాదారునే నియమించవచ్చును.

(2) దివాలాదారుకు అతని లేక అతని కుటుంబ పోషణ కొరకు లేక అతని సంపద పరిసమాపనములో అతడు నియోగించబడినచో, అతని సేవలకొరకు ప్రతిఫలముగా అతని ఆస్తి నుండి న్యాయస్థానము ఆయా సమయములందు తాను న్యాయమని తలచునట్టి బత్తెమును ఇప్పించవచ్చును. కాని, అట్టి ఏదేని బత్తెమును న్యాయస్థానము ఎప్పుడైనను మార్చవచ్చును లేదా సమాప్తము చేయవచ్చును.

**మిగులుపై దివాలాదారుకు హక్కు.**

67. ఈ చట్టము ద్వారా నిబంధించబడినట్లు ఋణదాతలకు వడ్డీతోసహా మరియు ఈ చట్టము క్రింద తీసుకొనబడిన చర్యలకైన వ్యయములను పూర్తిగా చెల్లించిన పిమ్మట ఏదైన మిగిలియున్నచో దానిని పొందుటకు దివాలాదారుకు హక్కు ఉండును.

**తనిఖీ కమిటీ.**

67-ఏ. (1) న్యాయస్థానము తాను సబబని తలచినచో, రిసీవరుచే జరుపబడు, దివాలాదారుని ఆస్తి వ్యవహారణను అధీక్షించు నిమిత్తము ఒక తనిఖీ కమిటీని నియమించుటకు, తమ ఋణములను రుజువు చేసిన ఋణదాతలకు ప్రాధికారమీయ వచ్చును.

(2) తనిఖీ కమిటీకి నియమించబడిన వ్యక్తులు, తమ ఋణములను రుజువు చేసిన ఋణదాతలు గాని లేక అట్టి ఋణదాతల నుండి సాధారణ ముక్తారునామాలను పొందిన వ్యక్తులు గాని అయి ఉండవలెను.

(3) ఆ తనిఖీ కమిటీకి, రిసీవరు చర్యలను నియంత్రణ చేయుటకు విహిత పరచబడినట్టి అధికారములు ఉండును.

## రిసీవరుపై న్యాయస్థానమునకు అపీలు.

రిసీవరుపై న్యాయస్థానమునకు అపీలు.

68. రిసీవరు చేసిన ఏదేని కార్యము లేక తీసికొనిన ఏదేని నిర్ణయము వలన దివాలాదారు గాని ఎవరేని ఋణదాత గాని లేక ఎవరేని ఇతర వ్యక్తిగాని వ్యథితుడైనచో అతడు న్యాయస్థానమునకు దరఖాస్తు చేయవచ్చును; న్యాయస్థానము, ఫిర్యాదుకు గురియైన కార్యమును లేక నిర్ణయమును ఖాయపరచవచ్చును, విపర్యయము చేయవచ్చును లేక సవరించవచ్చును మరియు తాను న్యాయోచితమని తలచునట్టి ఉత్తరువు చేయవచ్చును:

అయితే అట్లు ఫిర్యాదుకు గురియైన కార్యము చేసిన లేక నిర్ణయము తీసికొనిన తేదీ నుండి ఇరవై ఒక్క దినములు ముగిసిన పిమ్మట ఈ పరిచ్ఛేదము క్రింద దరఖాస్తు ఏదియు గ్రహించబడరాదు.

## భాగము 4.

## శాస్తులు.

ఋణస్థులచే అపరాధములు.

69. న్యాయనిర్ణయ ఉత్తరువు చేయుటకు పూర్వము గాని అటు పిమ్మట గాని ఎవరేని ఋణస్థుడు–

(ఏ) 22వ పరిచ్ఛేదము ద్వారా తనపై విధించబడిన కర్తవ్యములను బుద్ధి పూర్వకముగా నిర్వర్తించకుండినచో లేక ఈ చట్టము క్రింద ఋణదాతల మధ్య విభజించదగియున్న మరియు తత్సమయమున తన స్వాధీనములో లేక తన నియంత్రణా ధీనములో ఉన్న తన ఆస్తిలోని ఏదేని భాగమును న్యాయస్థానమునకు లేక దానిని స్వాధీనము చేసుకొనుటకు ప్రాధికారమీయబడిన ఎవరేని వ్యక్తికి స్వాధీనము చేయ కుండినచో, లేక

(బీ) తన వ్యవహారముల పరిస్థితిని కప్పిపుచ్చు లేక ఈ చట్టము యొక్క ఉద్దేశములను విఫలమొనర్చు ఆశయముతో, కపటపూర్వకముగా–

(i) ఈ చట్టము క్రింద దర్యాప్తుకు లోనైయున్న తన వ్యవహారములకు సంబంధించిన ఏదేని దస్తావేజును నాశముచేసినచో లేక అన్యథా, అది దాఖలు చేయ బడకుండ బుద్ధిపూర్వకముగా నివారించినచో లేక కావాలని నిలిపిఉంచినచో,

(ii) తప్పుడు పుస్తకములను ఉంచినచో, లేక ఉంచునట్లు చేసినచో, లేక

(iii) ఈ చట్టము క్రింద దర్యాప్తుకులోనైయున్న తన వ్యవహారములకు సంబంధించిన ఏదేని దస్తావేజులో తప్పుడునమోదులు చేసినచో, లేక నమోదులు చేయకుండ నిలిపిఉంచినచో లేక బుద్ధిపూర్వకముగా ఏదేని దస్తావేజును మార్చినచో, లేక తప్పుడుదగునట్లు చేసినచో, లేక

(సీ) తన ఋణదాతల మధ్య విభజనచేయవలసిన పైకమును తగ్గించు లేక తన

(i) తనకు రావలసిన లేక తాను చెల్లించవలసిన ఏదేని ఋణమును ఉన్మోచన చేసినచో లేక కప్పిపుచ్చినచో లేక

(ii) ఏ రకపుదైనప్పటికినీ తన ఆస్తిలోని ఏదేని భాగమును లేకుండ చేసినచో, ప్రభారమునకు గురిచేసినచో లేక తాకట్టు పెట్టినచో లేక దాచియుంచినచో-

అతడు దోషస్థాపన చేయబడిన మీదట, ఒక సంవత్సరము దాక ఉండగల కారావాసముతో శిక్షింపబడును.

69వ పరిచ్ఛేదము క్రింద ఆరోపణపై ప్రక్రియ.

70. 69వ పరిచ్ఛేదములో నిర్దేశించినట్టియు దివాలాదారు చేసినట్లు కనిపించు చున్నట్టియు ఏదేని అపరాధమును గూర్చి పరిశీలన జరుపుటకు ఆధారము ఉన్నదని న్యాయస్థానము, తాను ఆవశ్యకమని తలచునట్టి ప్రారంభిక పరిశీలన ఏదేని ఉన్నచో, దానిని జరిపిన పిమ్మట తృప్తిచెందినయెడల న్యాయస్థానము అట్లని నిశ్చయమును వ్రాసియుంచి అధికారితగల మొదటి తరగతి మేజిస్ట్రేటుకు వ్రాత మూలకముగా ఆ అపరాధమును గూర్చి ఫిర్యాదు చేయవచ్చును; అట్టి మేజిస్ట్రేటు ఆ ఫిర్యాదుపట్ల క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1898లో పేర్కొనబడిన రీతిగా వ్యవహరించ వలెను.

1898 లోని 5వ చట్టము.

ఉన్మోచన లేక రాజీకి పిమ్మట అపరాధిక దాయిత్వము.

71. ఎవరేని దివాలాదారు 69వ పరిచ్ఛేదములో నిర్దిష్టపరచిన ఏదేని అపరాధమునకై దోషియైనయెడల, అతడు, తన ఉన్మోచనను పొందినాడను లేక ఏదేని రాజీ లేక నిర్వహణ పథకము ప్రతిగ్రహింపబడినదను లేక ఆమోదించబడినదను కారణమునుబట్టి అందుకై చర్య తీసుకొనబడుట నుండి మినహాయింపు పొందదు.

అనున్ముక్త దివాలాదారు ఋణమును పొందుట.

72. (1) ఎవరేని వ్యక్తి నుండి యేబది రూపాయలు లేక అంతకు మించిన ఋణమును తాను అనున్ముక్త దివాలాదారునని అట్టి వ్యక్తికి తెలియజేయకుండ పొందిన అనున్ముక్త దివాలాదారు, మేజిస్ట్రేటుచే దోషస్థాపన చేయబడిన పిమ్మట, ఆరు మాసముల దాక ఉండగల కారావాసముతో గాని లేక జరిమానాతో గాని లేక ఈ రెండింటితో గాని శిక్షింపబడును.

(2) ఎవరేని అనున్ముక్త దివాలాదారు ఉపపరిచ్ఛేదము (1)లో నిర్దేశించిన అపరాధమును చేసినాడని విశ్వసించుటకు న్యాయస్థానమునకు కారణమున్నచో, ఆవశ్యక మగుచో ఏదేని ప్రారంభిక పరిశీలన జరిపి ఆ కేసును అత్యంత సమీపమునగల మొదటి తరగతి మేజిస్ట్రేటుకు విచారణ కొరకు పంపవచ్చును మరియు నిందితుని అభిరక్షకు పంపవచ్చును, లేదా అతడు మేజిస్ట్రేటు సమక్షమున హాజరగుటకు పర్యాప్తమైన ప్రతిభూతిని తీసుకొనవచ్చును మరియు అట్టి విచారణకు హాజరై సాక్ష్యమునిచ్చుటకు ఎవరేని వ్యక్తిని ఆబద్ధుని చేయవచ్చును.

దివాలాదారుని నిరర్హతలు.

73. (1) ఎవరేని ఋణస్థుడు ఈ చట్టము క్రింద దివాలాదారుగా న్యాయ నిర్ణయము చేయబడినయెడల లేక తిరిగి న్యాయనిర్ణయము చేయబడినయెడల, ఈ పరిచ్ఛేదపు నిబంధనలకు లోబడి, అతడు-

(ఏ) ఒక మేజిస్ట్రేటుగా నియమింపబడుటకు లేక వ్యవహరించుటకు;

(బీ) ఏదేని స్థానిక ప్రాధికార సంస్థలో ఏదేని పదవికి నియామకము ఎన్నిక ద్వారా జరుగునెడల, అట్టి పదవికి ఎన్నుకొనబడుటకు లేక జీతము ఏదియు ఈయబడని ఏదేని అట్టి పదవియందుండుటకు, లేక అట్టి పదవిని నిర్వహించుటకు;

(సీ) ఏదేని స్థానిక ప్రాధికారసంస్థ సభ్యుడుగా ఎన్నుకొనబడుటకు లేక ఉపవిష్టుడగుటకు లేక వోటు చేయుటకు;

(2) దివాలాదారు ఈ పరిచ్ఛేదము క్రిందలోనగునట్టి నిరర్హతలు–

(ఏ) న్యాయనిర్ణయ ఉత్తరువు 35వ పరిచ్ఛేదము క్రింద రద్దు చేయ బడినచో, లేక

(బీ) అతని దుర్వర్తనము ఏదియు లేకుండ దురదృష్టము వలన అతడు దివాలా తీసినాడను ధ్రువపత్రముతో న్యాయస్థానము నుండి సంపూర్ణ లేక షరతు యుతమైన ఉన్మోచన ఉత్తరువును అతడు పొందినచో–తొలగిపోవును మరియు అవి అంతమగును.

(3) న్యాయస్థానము తాను సబబని తలచునట్లు అట్టి ధ్రువపత్రము నొసగ వచ్చును లేక నిరాకరించవచ్చును; కాని నిరాకరణ ఉత్తరువేదైనను అపీలుకు లోనైయుండును.

## భాగము 5.

## సంక్షిప్త వ్యవహారణ.

74. ఎవరేని ఋణస్థునిచే లేక అతనిపై అర్జీ సమర్పించబడినప్పుడు, ఋణస్థుని ఆస్తి విలువ అయిదు వందల రూపాయలకు మించకపోవచ్చునని అఫిడవిటు ద్వారా గాని ఇతర విధముగా గాని న్యాయస్థానము తృప్తిచెందినచో ఋణస్థుని సంపద యొక్క వ్యవహారణ సంక్షిప్త పద్ధతిలో జరుగవలెనని న్యాయస్థానము ఉత్తరువు చేయ వచ్చును; అందు మీదట ఈ చట్టపు నిబంధనలు ఈ క్రింది మార్పులకు లోబడి యుండును, అవేవనగా:– సంక్షిప్త వ్యవహారణ.

(i) న్యాయస్థానము వేరు విధముగా ఆదేశించిననే తప్ప, ఈ చట్టము క్రింద అపేక్షితమైన నోటీసు ఏదియు రాజపత్రములో ప్రచురింపబడరాదు;

(ii) ఋణస్థుడు పెట్టుకొనిన అర్జీ స్వీకరించబడిన మీదట, ఋణస్థుని ఆస్తి రిసీవరుగా న్యాయస్థానమునందు నిహితమగును.

(iii) అర్జీని ఆకర్ణించునప్పుడు, న్యాయస్థానము ఋణస్థుని ఋణములను అతని సంపత్తిని గురించి పరిశీలన జరిపి వాటిని వ్రాతమూలకమైన ఉత్తరువు ద్వారా నిర్ధారణ చేయవలెను; 33వ పరిచ్ఛేదపు నిబంధనల క్రింద అనుసూచిని రూపొందించ నక్కరలేదు;

(iv) ఋణస్థుని ఆస్తిని యుక్తమైనంత శీఘ్రముగా రాబట్టవలెను; అటు పిమ్మట ఆచరణ సాధ్యమైనపుడు, ఒకే భాగదేయములో పంపిణీ చేయవలెను;

(v) న్యాయనిర్ణయపు తేదీ నుండి ఆరు మాసముల లోపల ఋణస్థుడు తన ఉన్మోచనకొరకైన దరఖాస్తు చేయవలెను; మరియు

(vi) వ్యయమును పొదుపుచేయు మరియు ప్రక్రియను సరళము చేయు దృష్టితో విహితపరచబడునట్టి ఇతర మార్పులు:

అయితే న్యాయస్థానము ఎప్పుడైనను, ఋణస్థుని సంపద విషయములో ఈ చట్టములో నిబంధింపబడిన సాధారణ ప్రక్రియనే అనుసరించవలెనని ఆదేశించవచ్చును; అటు పిమ్మట ఈ చట్టము తదనుసారముగనే ప్రభావము కలిగియుండును.

## భాగము 6.

## అపీళ్లు.

అపీళ్లు.

75. (1) ఒక జిల్లా న్యాయస్థానమునకు అధీనస్థమైన ఏదేని న్యాయస్థానము, దివాలా అధికారితను వినియోగించుచు తీసుకొనిన నిర్ణయము వలన లేక చేసిన ఉత్తరువు వలన వ్యధితుడైన ఋణస్థుడు, ఎవరేని ఋణదాత, రిసీవరు లేక ఎవరేని ఇతర వ్యక్తి, జిల్లా న్యాయస్థానమునకు అపీలు చేసుకొనవచ్చును; అట్టి అపీలుపై జిల్లా న్యాయస్థానము ఉత్తరువు అంతిమమైనదై యుండును:

అయితే, ఉన్నత న్యాయస్థానము, జిల్లా న్యాయస్థానముచే నిర్ణయము ఒసగబడిన ఏదేని అపీలులో చేయబడిన ఏదేని ఉత్తరువు శాసనానుసారముగా ఉన్నదని రూఢిచేసికొను నిమిత్తము ఆ కేసును తెప్పించుకొని దాని విషయములో తాను సబబని తలచునట్టి ఉత్తరువును చేయవచ్చును:

అంతేకాక, 4వ పరిచ్ఛేదము క్రింద ఒక అధీనస్థ న్యాయస్థానము యొక్క నిర్ణయముపై చేసిన అపీలులో జిల్లా న్యాయస్థానపు నిర్ణయము వలన వ్యధితుడైనట్టి ఎవరేని వ్యక్తి, సివిలు ప్రక్రియా స్మృతి, 1908 యొక్క 100వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1)లో పేర్కొనిన ఏదేని ఆధారముపై ఉన్నత న్యాయస్థానమునకు అపీలు చేయవచ్చును.

(2) ఏదేని అధీనస్థ న్యాయస్థానముచే చేయబడిన ఉత్తరువుపై చేసిన అపీలులో తీసికొనిన నిర్ణయము లేక చేసిన ఉత్తరువు వలన గాక, అన్యథా జిల్లా న్యాయస్థానము అనుసూచి 1లో నిర్దిష్టపరచినట్లు తీసికొనిన నిర్ణయము లేక చేసిన ఉత్తరువు వలన వ్యధితుడైనట్టి ఎవరేని వ్యక్తి, ఉన్నత న్యాయస్థానమునకు అపీలు చేయవచ్చును.

(3) అధీనస్థ న్యాయస్థానముచే చేయబడిన ఉత్తరువుపై చేసిన అపీలులో గాక అన్యథా, జిల్లా న్యాయస్థానముచే చేయబడిన ఏదేని ఇతర ఉత్తరువు వలన వ్యధితుడైనట్టి ఏ వ్యక్తియైనను, జిల్లా న్యాయస్థానము యొక్క లేక ఉన్నత న్యాయస్థానము యొక్క అనుజ్ఞతో, ఉన్నత న్యాయస్థానమునకు అపీలు చేయవచ్చును.

(4) ఈ పరిచ్ఛేదము క్రింద జిల్లా న్యాయస్థానమునకు గాని ఉన్నత న్యాయస్థానమునకు గాని అపీళ్లు చేయుటకొరకు కాలపరిమితి వరుసగా ముప్పది దినములు మరియు తొంబది దినములు అయియుండును.

## భాగము 7.

## వివిధములు.

ఖర్చులు.

76. సివిలు కారాగారములో ఋణస్థుడిని పోషించుటకగు ఖర్చులతో సహా ఈ చట్టము క్రింద ఏదేని చర్యకగు ఖర్చులు, ఈ చట్టము క్రింద చేయబడు ఏవేని నియమములకు లోబడి, ఆ చర్య ఏ న్యాయస్థానములో జరుపబడినదో ఆ న్యాయస్థాన వివేచనాధీనమై ఉండును.

న్యాయస్థానములు ఒకదానికొకటి సహాయకముగా నుండుట.

77. దివాలా విషయములో అధికారిత కలిగియున్నట్టి న్యాయస్థానములన్నియు మరియు అట్టి న్యాయస్థానముల అధికారులు దివాలా విషయములన్నింటిలోను తమతమ పరిధిలో విడివిడిగా ఒకదానికొకటి తోడ్పడుచు వ్యవహరించవలెను మరియు ఒకదానికొకటి సహాయకముగా ఉండవలెను; సదరు న్యాయస్థానములలో ఒక న్యాయస్థానము

ఉత్తరువు ద్వారా ఆదేశించబడినట్టి విషయములను గురించి, తమతమ అధికారితా పరిధులలోని అటువంటి విషయములలో అట్టి న్యాయస్థానములలో ఏదేని వినియోగించదగి యున్నట్టి అధికారితను వినియోగించుటక్కె అట్టి వేరొక న్యాయస్థానమునకు వీలు కలిగించుటకు సరిపోవునంతదిగా భావించవలెను.

78. (1) భారత కాలపరిమితి చట్టము, 1908 యొక్క 5వ మరియు 12వ పరిచ్ఛేదముల నిబంధనలు, ఈ చట్టము క్రింది అపీళ్లకు, దరఖాస్తులకు వర్తించును; సదరు 12వ పరిచ్ఛేదపు ప్రయోజనముల కొరకు 4వ పరిచ్ఛేదము క్రింది నిర్ణయమును ఒక డిక్రీగా భావించవలెను.

పరిమితి. 1908 లోని 9వ చట్టము.

(2) ఏదేని న్యాయనిర్ణయ ఉత్తరువు ఈ చట్టము క్రింద రద్దు చేయబడిన యెడల, దేని విషయములో 28వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) క్రింద అనుజ్ఞ పొందబడినదో అట్టి దావా లేక దరఖాస్తు కానట్టిద్కె, ఈ చట్టము క్రింద న్యాయ నిర్ణయ ఉత్తరువు చేయబడకుండినచో వేయబడియుండెడి ఏదేని దావా, లేక డిక్రీ అమలునక్కె వేయబడియుండెడి ఏదేని దరఖాస్తు కొరకు విహితపరచబడినట్టి కాలపరిమితి అవధిని సంగణన చేయుటలో, న్యాయనిర్ణయ ఉత్తరువు తేదీ నుండి రద్దు ఉత్తరువు తేదీ వరకుగల కాలావధిని మినహాయించవలెను:

అయితే, ఈ పరిచ్ఛేదములోనిదేదియు, ఈ చట్టము క్రింద రుజువు పరచదగినద్కెయుండి రుజువుపరచబడని ఋణమునకు సంబంధించిన దావా లేక దరఖాస్తుకు వర్తించదు.

79. (1) ఉన్నత న్యాయస్థానము రాజ్యప్రభుత్వపు పూర్వమంజూరీతో ఈ చట్టపు నిబంధనలను అమలుపరచుటకు నియమములు చేయవచ్చును.

నియమములు చేయుటకు అధికారము.

(2) ప్రత్యేకముగా, మరియు ప్కైన తెల్పిన అధికారము యొక్క వ్యాపకతకు భంగము లేకుండ అట్టి నియమములలో–

(ఏ) 6వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (3) యొక్క ఖండము (ఏ) క్రింద దివాలా నోటీసు యొక్క ప్రరూపము, మరియు ఖండము (బీ) క్రింద అట్టి నోటీసును జారీచేయు రీతి కొరకు;

(ఏఏ) (అధికారిక రిసీవరు కానట్టి) రిసీవర్ల నియామకము, వారి ప్రతిమూల్యము, రిసీవర్లందరి లెక్కల ఆడిటు మరియు అట్టి ఆడిటుకగు ఖర్చుల కొరకు,

(బీ) ఋణదాతల సమావేశముల కొరకు;

(సీ) ఋణస్థుడు ఒక ఫర్మ్ అయిన యెడల అనుసరించవలసిన ప్రక్రియ కొరకు;

(డీ) సంక్షిప్త రీతిలో వ్యవహరింపబడవలసిన సంపదల విషయములో అనుసరించవలసిన ప్రక్రియ కొరకు; మరియు

(ఈ) విహితపరచబడవలసిన లేక విహితపరచబడదగిన ఏదేని విషయము కొరకు;

నిబంధనలు చేయవచ్చును.

(3) ఈ పరిచ్ఛేదము క్రింద చేయబడు నియమములన్నియు రాజపత్రములో ప్రచురించబడవలెను; అట్లు ప్రచురించబడినమీదట అవి ఈ చట్టములో అధిశాసించబడి యుండిన ఎట్లో అట్లే ప్రభావము కలిగియుండును.

అధికారిక రిసీవర్లకు అధికారముల ప్రత్యాయోజనము.

80. (1) ఉన్నత న్యాయస్థానము అటువంటి మంజూరీతో ఈ చట్టము ద్వారా న్యాయస్థానమునకు అధికారిత ఈయబడినట్టి ఏవేని విషయములలో న్యాయస్థానపు ఆదేశములకు లోబడి, అధికారిక రిసీవరుకు ఈ క్రింది అన్ని లేక ఏవేని అధికారములు ఉండునని, ఆయా సమయములందు ఆదేశించవచ్చును, అవేవనగా:-

(ఏ) x x x x x x x

(బీ) ఋణదాతల అనుసూచీలను రూపొందించుటకు, రుజువులను స్వీకరించుటకు లేక తిరస్కరించుటకు,

(సీ) x x x x x x x

(డీ) x x x x x x x

(ఈ) ఏదేని అత్యవసర సందర్భములో మధ్యకాలీన ఉత్తరువులను చేయుటకు; మరియు

(ఎఫ్) ప్రతివాదము చేయబడని లేక ఏకపక్షీయమైన ఏదేని చర్యను ఆకర్ణించుటకు లేక నిర్ధారణ చేయుటకు.

(2) 68వ పరిచ్ఛేదములో నిబంధింపబడినట్లు న్యాయస్థానమునకు అపీలు చేసికొనబడుటకు లోబడి, సదరు అధికారములను వినియోగించుచు అధికారిక రిసీవరు చేసిన ఏదేని ఉత్తరువును లేక కార్యమును, అది న్యాయస్థానపు ఉత్తరువైనట్లు లేక కార్యమైనట్లు భావించవలెను.

కొన్ని న్యాయస్థానములకు కొన్ని నిబంధనలు వర్తించకుండ చేయుటకు రాజ్యప్రభుత్వ అధికారము.

81. రాజపత్రములో అధిసూచన ద్వారా ఏదేని రాజ్యప్రభుత్వము, అనుసూచి 2లో నిర్దిష్టపరచబడిన ఈ చట్టము నందలి ఏవేని నిబంధనలు, అట్టి రాజ్య ప్రభుత్వముచే పరిపాలింపబడు రాజ్యక్షేత్రముల యొక్క ఏదేని భాగములో ఈ చట్టము క్రింద అధికారిత కలిగిన ఏదేని న్యాయస్థానములో లేక న్యాయస్థానములలో గల దివాలా చర్యలకు వర్తించవని ప్రఖ్యానించవచ్చును.

వ్యావృత్తులు.

82. ఈ చట్టములోనిది ఏదియు-

1909 లోని 3వ చట్టము.

(ఏ) ప్రెసిడెన్సీ పట్టణముల దివాలా చట్టము, 1909కి భంగము కలిగించదు; లేక

1879 లోని 7వ చట్టము.

(బీ) దక్కన్ వ్యవసాయదారుల పరిహార చట్టము, 1879 యొక్క అధ్యాయము 4 వర్తించదగు కేసులకు వర్తించదు.

రద్దులు.

83. (1) ........

1877 లోని 10వ చట్టము. 1882 లోని 14వ చట్టము.

(2) ఈ చట్టము ప్రారంభమైన తేదీన అమలులోనున్న ఏదేని అధిశాసనములో లేక పత్రములో, సివిలు ప్రక్రియా స్మృతి, 1877 యొక్క లేక సివిలు ప్రక్రియా స్మృతి 1882 యొక్క అధ్యాయము 20 (దివాలా తీసిన నిర్ణీత ఋణస్థులు)ను గూర్చిన లేక ఆ అధ్యాయములలోని ఏదేని పరిచ్ఛేదమును గూర్చిన నిర్దేశము చేయబడిన యెడల, ఆచరణ సాధ్యమైనంత మేరకు అట్టి నిర్దేశమును ఈ చట్టమునకు లేక దీనిలోని తత్సమానమైన పరిచ్ఛేదమునకు వర్తించునదిగా అన్వయించవలెను.

## అనుసూచి 1.

(పరిచ్ఛేదము 75 (2) చూడుము)

ఏ నిర్ణయములపై మరియు ఉత్తరువులపై పరిచ్ఛేదము 75 (2) క్రింద ఉన్నత న్యాయస్థానమునకు అపీళ్లు ఉండునో ఆ నిర్ణయములు మరియు ఉత్తరువులు.

| పరిచ్ఛేదము | నిర్ణయము లేక ఉత్తరువు స్వభావము. |
|---|---|
| 4 | దివాలాలో ఉత్పన్నమగు హక్కుమూలము పూర్వికత మొదలైన ప్రశ్నల నిర్ణయము |
| 25 | అర్జీని కొట్టివేయు ఉత్తరువు. |
| 26 | నష్టపరిహారమును అధినిర్ణయము చేయు ఉత్తరువు. |
| 27 | న్యాయనిర్ణయ ఉత్తరువు. |
| 33 | అనుసూచిలోని నమోదులకు సంబంధించిన ఉత్తరువులు. |
| 35 | న్యాయనిర్ణయమును రద్దుచేయు ఉత్తరువు. |
| 37 | న్యాయనిర్ణయము రద్దు అయిన పిమ్మట ఋణస్థుని ఆస్తి ఏషరతులపై అతనికి తిరిగి చెందవలెనో ఆ షరతులను ప్రఖ్యానించు ఉత్తరువు. |
| 41 | ఉన్మోచన కొరకు చేయబడిన దరఖాస్తుపై ఉత్తరువు. |
| 50 | అనుసూచిలోని నమోదులను తొలగించు లేక తగ్గించు ఉత్తరువు. |
| 53 | స్వచ్ఛంద అంతరణను రద్దుచేయు ఉత్తరువు. |
| 54 | ఆస్తి అంతరణ, ఒక ఋణదాత పేర అగ్రగణ్యమైనదగునను నిర్ణయము. |

## అనుసూచి 2.

(81వ పరిచ్ఛేదము చూడుము)

రాజ్యప్రభుత్వములు చట్టములోని ఏ నిబంధనలను వర్తించకుండ చేయవచ్చునో ఆ నిబంధనలు.

| చట్టపు నిబంధనలు | విషయము |
|---|---|
| పరిచ్ఛేదము | |
| 26 | నష్టపరిహారము యొక్క అధినిర్ణయము. |
| 28 ఉపపరిచ్ఛేదము (3) | దివాలాదారే స్వంతదారని చెప్పబడెడి ఆస్తి. |
| 34 | ఈ చట్టము క్రింద రుజువు చేయదగు ఋణములు. |
| 38<br>39<br>40 | రాజీలు మరియు ఏర్పాటు పథకములు. |
| 42 ఉపపరిచ్ఛేదములు (1) మరియు (2) | సంపూర్ణ ఉన్మోచనను నిరాకరించవలసిన బాధ్యత. |
| 45<br>46<br>47<br>48<br>49<br>50 | ఋణములను రుజువుచేయు పద్ధతి. |
| 51<br>52<br>53<br>54<br>55 | పూర్వ వ్యవహారములపై దివాలా ప్రభావము |

| చట్టపు నిబంధనలు | విషయము |
| --- | --- |
| 61 (ఉపపరిచ్ఛేదము (1) యొక్క ఖండను (ఏ) మరియు ఉపపరిచ్ఛేదము (4) తప్ప) | ఋణముల పూర్వికత. |
| 62, 63, 64, 65 | భాగదేయములు. |
| 66 | దివాలాదారుచే నిర్వహణ మరియు అతనికి బత్తెము. |
| 72 | అనున్మక్త దివాలాదారు ఋణము పొందినందుకు శాస్తి. |

అనుసూచి 3 (రద్దు చేయబడిన అధిశాసనములు) రద్దుచేయు చట్టము 1927 (1927 లోని 12వది) పరిచ్ఛేదము 2 మరియు అనుసూచి ద్వారా రద్దు చేయబడినది.

వి.యస్. రమాదేవి,
కార్యదర్శి, భారత ప్రభుత్వము.